

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ ఎ.సిరి

# ఉల్లి రైతులకు పరిహారమేదీ...?

పత్తికొండలో ఉల్లి పంటను దున్నేస్తున్న రైతు పులికొండ

## ప్రభుత్వం ఆదుకోవాలి

నాలుగు ఎకరాలలో ఐదు లక్షలు అప్పు తెచ్చి ఉల్లి పంట సాగు చేశాను. పంట కోత కోసే సమయానికి గిట్టుబాటు ధర లేదు. కోత కోసి మార్కెట్ కి తీసుకొని వెళితే మరింత అప్పు పడుతుందని భయపడి పంటను ఎద్దులతో దున్నేశాను. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి.

**- పులికొండ, పత్తికొండ గ్రామం.**

## కోత కూలీ కూడా రాదని పంటను వదిలేసా

నేను రెండెకరాల్లో ఉల్లి పంట సాగుచేశాను. ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టాను. కోసిన కూలి రూ.15వేలు అవుతుంది. మార్కెట్‌కు తీసుకెళ్లినా కనీసం ఆ ధర కూడా రాదు. గిట్టుబాటు ధర లేక, కూలీల ఖర్చులు కూడా రాకపోవడంతో ఉల్లిగడ్డలను వదిలేశాను.

**- శ్రీరామ్ రెడ్డి, చిన్న వంగలి, చాగలమర్రి మండలం.**

## మాటల్లోనే సిఎం హామీ

## సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు

**వర్షాలకు పంట కుళ్లిపోయి ఖరీఫ్‌లో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉల్లి రైతులను ఆదుకునేందుకు హెక్టారుకు రూ.50వేలు పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా ఇప్పటి వరకూ ఆ హామీ ఆచరణకు నోచుకోలేదు. ఆ సాయం కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు..**

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 43,817 ఎకరాలు కాగా ఈ ఏడాది 26,696 ఎకరాల్లో ఉల్లి సాగైంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగు చేసేందుకు విత్తనాలకు, రసాయనిక ఎరువులకు, సేద్యానికి రూ.4 వేలు, కలుపు తీయడానికి, క్రిమిసంహారక మందులకు, కోతలకు కలిపి రూ.1.5 లక్షల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఈ ఏడాది ఆగస్టులో కురిసిన వర్షాలకు ఉల్లి దెబ్బతినడంతో మార్కెట్‌లో ధర దక్కలేదు. క్వింటా కనిష్ట ధర రూ.501కి పడిపోయింది. కర్నూలు మార్కెట్‌కు సరుకు తెచ్చినా ధర లేక బయట తక్కువ ధరకు అమ్ముకుని వెళ్లిపోతున్నారని పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన ముఖ్యమంత్రి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1200కు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ప్రారంభించిన మూడు రోజులకే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఆపేశారు. మూడు రోజుల్లో 1226 టన్నుల మాత్రమే ఉల్లిని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశారు. నిల్వ చేసుకోవడానికి వీలు లేకపోవడంతో కొనుగోళ్లు ఆపేశారు. క్వింటా రూ.1200కు కొన్నా కూడా రైతుకు నష్టమే వచ్చింది. రైతుకు పెట్టుబడి కూడా దక్కలేదు. ఆ తరువాత ట్రేడర్లు కొనుగోలు చేసిన ధర రూ.1200 కంటే తక్కువ ఉంటే ఆ తేడా మొత్తాన్ని బోనస్‌గా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా అందుకు పలు నిబంధనలు పెట్టడంతో రైతులకు ప్రభుత్వం నమ్మకం కలగలేదు. దీంతో చాలా మంది రైతులు పొలాల్లోనే వదిలేశారు. పత్తికొండ మండలం ఎం.అగ్రహారానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశాడు. కోత కూడా కోశాడు. ధరలేదని పొలం పక్కడే పారబోశాడు. అదే మండలంలోని చిన్నహుల్తికి చెందిన చెన్నయ్య కూడా రెండు ఎకరాల్లో ఉల్లిని సాగు చేసి పంటను దున్నేశాడు. దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో రేమట వలి సాహెబ్ అనే రైతు 4.50 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన పంట చేతికి వచ్చిన సమయానికి ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలంలోనే గొర్రెలకు వదిలేశాడు. ఆ పరిస్థితుల్లో ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేలు ఇస్తామని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. సెప్టెంబర్‌లో ఈ ప్రకటన చేసినా నేటికీ అమలుకు నోచుకోలేదు. ఆ పరిహారం పరిహాసంగానే మిగిలిపోయింది. ఈ పరిహారానికి ఎవరు అర్హులనే విధివిధానాలు కూడా ఖరారు కాలేదు. ఈ పరిహారం అంశాన్ని గత నెల 7న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలోనూ పలువురు ఎంపిపిలు, జడ్‌పిటిసి సభ్యులు ప్రస్తావించారు. ఆ పరిహారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. 13 వేల ఎకరాలకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా విధివిధానాలు ఖరారు కాలేదని హార్టికల్చర్ అధికారులు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం పరిహారం ఇస్తే పంట సాగు చేయడానికి చేసిన అప్పులు తీర్చుకోవడానికి ఉపయోగపడతాయని రైతులు చెబుతున్నారు. పిల్లాపాపలను బతికించుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. ఏమి చేయాలో తెలీక దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు.

### తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

ఉల్లి ధరలు పతనమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ.1200కు కొంటామని మూన్నాళ్లకే ఆపేశారు. హెక్టారుకు రూ.50వేలు ఇస్తామని మాట ఇచ్చారు. ఆ మాటా నెరవేర్చ లేదు. రైతులను మోసం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుంది. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఉల్లి రైతుల ఇచ్చిన హామీని అమలు చేయాలి. హెక్టారుకు రూ.50వేలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.

**- జి.రామకృష్ణ, రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి.**

# పోలియో చుక్కలు తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

పిల్లల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సూచించారు. ఆదివారం కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ స్మారక పాఠశాలలో ఏర్పాటు పల్స్‌పోలియో కేంద్రంలో జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు చుక్కలతో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం. 100శాతం లక్ష్యం సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 3.52 లక్షల పిల్లలకు 6 లక్షల డోసులు అందజేశామన్నారు. 1,630 బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కేంద్రాలు. మిస్ అయితే 22, 23 తేదీల్లో డోర్‌టు-డోర్ ద్వారా చుక్కలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఎల్.భాస్కర్ , కార్పొరేటర్ పద్మలత రెడ్డి పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు రెండు చుక్కలు

**- కలెక్టర్ జి.రాజకుమారి**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

రెండు చుక్కలు చిన్నారి భవిష్యత్తుకు బాటలు వేస్తాయని, పోలియో రక్కసి నుండి చిన్నారులను కాపాడుకుని నంద్యాలను పోలియో రహిత జిల్లాగా మారుద్దామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల పట్టణం నూనెపల్లి ప్రాంతంలోని ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనకు అందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. జిల్లాలో 2 లక్షల 35 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెసి కె.కార్తీక్, రాష్ట్ర వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణతోపాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ జి.రాజకుమారి

# అబూబకర్ సేవలు మరువలేనివి

**- ఆయన ఆశయాలు నెరవేరినప్పుడే నిజమైన నివాళి**
**- సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్**

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

బాధింపబడిన పీడిత ప్రజల హక్కుల కోసం కులమతాలు, పార్టీలకతీతంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు అబూబకర్ చేసిన సేవలు మరువ లేనివని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. ఆదివారం నందికొట్కూరులోని ఆత్మకూరు రోడ్డులో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ ఆధ్వర్యంలో అబూబక్కర్ సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. ఎంఏ.గఫూర్‌తో పాటు ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిస్తీ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ దారా సుధీర్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు తదితరులు అబూబక్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ స్థాపించినప్పటి నుండి అబూబక్కర్ ఎంతో చురుగ్గా పని చేసేవారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై వివిధ రూపాలలో ఉద్యమాలు చేసి పరిష్కరించారని చెప్పారు. సమైక్యాంధ్ర ఉద్యమం, జిల్లాల పునర్విభజనలో భాగంగా నంద్యాల వద్దు-కర్నూలు ముద్దు నిరసన, ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్, ఉర్దూ ఘర్ కమ్యూనిటీ షాదీ ఖానా భవనం మంజూరుకు, ఉర్దూ జూనియర్ కళాశాల, నిరుపేద ముస్లిం పిల్లల ఖత్నా (వడుగుల) కార్యక్రమం, వేసవికాలంలో పట్టణంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం, కార్తీక మాసంలో శివ స్వాములకు, అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం, అనాథలు, నిరాశ్రయులు ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలు చేయడం ఇలా ఎన్నో సమాజ సేవ కార్యక్రమాలు చేస్తూ జీవితాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా అబుబక్కర్‌కు అవకాశం కల్పించారన్నారు. పట్టణంలో అన్ని ప్రజా సంఘాల నాయకులతో ఎంతో కలుపుగోలుగా ఉండే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. అబూబక్కర్ ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో అబుబక్కర్ సోదరులు స్టార్ వలి, ఎల్ఐసి మహబూబ్ బాషా, అల్లుడు అబ్దుల్లా, కుమారుడు అల్తాఫ్, హాజీ, అడ్వకేట్ రియాజ్, కుటుంబ సభ్యులు షఫీ ఖాన్, వహబ్ ఖాన్, ఫైజుల్లా, ఇర్ఫాన్, రిజ్వాన్, వైసిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు మార్కెట్ రాజు, అవాజ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహిమాన్, కమిటీ జిల్లా నాయకులు సలాం ఖాన్, మహబూబ్ బాషా, మౌలానా ఆసిఫ్, మహిళా సంఘం నాయకురాలు బీబి, జయన్న, ఖాజా పీర్, రఫీ ఖాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్

## కర్నూలుకు కృష్ణమ్మ, నంద్యాలకు చరితా రెడ్డి

**- టిడిపి జిల్లా అధ్యక్షుల నియామకం**
**- ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు యాదవ్, ఫిరోజ్**

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

టిడిపి జిల్లా అధ్యక్షులను ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఆ జాబితాలో రెండు జిల్లాల అధ్యక్ష పదవులు మహిళలకే దక్కాయి. కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మను నియమించారు. నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా గౌరు చరితా రెడ్డిని నియమించారు. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూల నాగరాజు యాదవ్‌ను, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండి ఫిరోజ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

గుడిసె కృష్ణమ్మ

గౌరు చరితా రెడ్డి

## గౌరు చరిత ఎంపిక పట్ల టిడిపి శ్రేణుల హర్షం

**ప్రజాశక్తి - పాణ్యం**

టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని ఎంపిక చేయడం పట్ల టిడిపి మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చరితమ్మ ఒకవైపు నియోజకవర్గానికి మంచి సేవలు అందిస్తూ, మరోవైపు జిల్లా వ్యాప్తంగా పార్టీని పటిష్టం చేసే బాధ్యత తీసుకోవడం నిజంగానే అభినందించదగ్గ విషయమని నాయకులు అన్నారు. లాయర్ బాబు మాట్లాడుతూ గౌరు చరిత రెడ్డి నాయకత్వంలో నంద్యాల జిల్లాలో పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని కనబరుస్తుందన్నారు. అధ్యక్షురాలిగా ఎంపిక చేయడం పట్ల పాణ్యం ఎంపిటిసి రంగ రమేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, అమరసింహారెడ్డి, దానం, మిలటరీ సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కర్నూలు నగరంలో ప్రచారం చేశామని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐటియు 18 వ అఖిలభారత మహాసభలు ఈనెల 31 నుండి 2026 జనవరి 4వ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం కార్మిక కర్షక శ్రామికులందరూ కరపత్రాలు పంచుతూ పోస్టర్లు గోడలకు అతికించి, బైకులకు ,ఆటోలకు స్టిక్కర్లు వేస్తూ కార్మికుల ఇళ్లపై జెండాలు కట్టుకుని, కార్మిక వాడవాడలలో తోరణాలు కట్టిజెండాలను ఎగరవేసి అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి అని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగానే శ్రామిక ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 22 న సాయంత్రం 5 గంటలకు కల్లూరు చెన్నమ్మ సర్కిల్ వద్ద శ్రామిక ఉత్సవ్ కళారూపాల ప్రదర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. రెండు గంటల పాటు ఆట, పాట, మాట, డాన్సులు నాటికలు, పద్యాలు, "డ్రగ్స్ వద్దు- జీవితమే ముద్దు' మత్తుకు బానిస కావొద్దు - మట్టిలో కలిసిపోవద్దు"వంటి కళారూపాలు ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాభిమానులు కళాపోషకులు కార్మికులు, కర్షకులు ,విద్యావంతులు, మేధావులు, యువకులు, మహిళలు, చిన్నారులు అందరూ ఈ కళారూపాలను తిలకించి శ్రామిక ఉత్సవ కళారూపాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అందరిని సాదరంగా ఆహ్వానించారు.

# కర్నూలు ఎపిఎన్‌జిఒ కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా ఎంసి కాశన్న**

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు నగర ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఎమ్మిగనూరు అధ్యక్షులు మద్దిలేటి ఆధ్వర్యంలో నామినేషన్ల ప్రక్రియ జరిగింది. నగర యూనిట్‌కు 19 పోస్టులకు 19 నామినేషన్లు మాత్రమే వచ్చినందున ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కర్నూలు నగర యూనిట్ అధ్యక్షుడిగా మూడవసారి ఎంసి కాశన్న ఎన్నికయ్యారు. నగర కార్యదర్శిగా ఎం. రామకృష్ణ, కోశాధికారిగా హరికృష్ణ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. అసోసియేట్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎస్. సాయిరాం, కరిముల్లా, చలపతి, వరలక్ష్మి, రజని ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా కపా సాగర్, సంయుక్త కార్యదర్శులుగా సుధాకర్ రెడ్డి, విజయ్ కృష్ణ, వివి ప్రవీణ్ కుమార్, టి సురేష్, లక్ష్మీ నరసయ్య, ప్రమీల రాణి నియమితులయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఆడ హాక్ కమిటీ చైర్మన్ నాగరాజు అబ్జర్వర్‌గా, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కన్వీనర్‌గా, నాగేశ్వర్ రెడ్డి సహాయ ఎన్నికల అధికారిగా, లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఒ నూతన కార్యవర్గం

## జూడోలో కర్నూలు విద్యార్థుల జోరు

**- అమీర్‌కు కాంస్య పతకం**

**ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్** : రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో కర్నూలు నగరానికి చెందిన ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో షేక్ .అమీర్ కాంస్య పతకం సాధించాడు. అమీర్‌తో పాటు ఈ పోటీల్లో అదే పాఠశాలకు చెందిన షేక్‌ఫైజాన్, షేక్‌ఆయాజ్, షేక్‌సమీ, షేక్ షాహిద్‌లు పాల్గొని తమ మేటి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. పుష్పరాజ్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిరంతర శ్రమతోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుమారి, ఉమా మహేశ్వరి, శారద పడిన శ్రమను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. వారి శిక్షణ, అంకితభావం వల్లే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించగలిగారని ప్రశంసించారు. విద్యార్థులకు అండగా నిలిచిన జిల్లా జూడో అసోసియేషన్ షేక్ రసూల్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



మెడల్‌ను చూపుతున్న అమీర్

# సామ్యవాదస్థాపనకు అభ్యుదయ రచయితలు కృషి

**- ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి**

**ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్**

సామాజిక రుగ్మతల విముక్తి కోసం మార్క్సిజం ఈ సమాజానికి అనివార్యమని, సామ్యవాద స్థాపనకు అభ్యుదయ రచయితలు కృషి చేయాలని, ఆర్థిక వాస్తవికత మార్క్సిజంలో ఉన్న విశ్వజనీన సిద్ధాంతమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమీ , అరసం సంయుక్త ఆధ్వర్యంలో 90 ఏళ్ల అభ్యుదయ సాహిత్యం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రారంభ సభకు అరసం జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యంలో వేల కథలు లక్షల కవితలు, వందలాది నాటకాలు, నవలలు, విమర్శలు, పరిశోధన గ్రంథాలు ఐదు వేలకు పైగా వ్యాసాలు వచ్చాయన్నారు. ఇదంతా అభ్యుదయ సాహిత్య కృషిలో భాగమని, వెయ్యేళ్ల సాహిత్య చరిత్రలో అభ్యుదయ సాహిత్యానికి కీలక పాత్ర అని అన్నారు. ఈ భూమి మాదిగలదే అన్న పాల్కురికి సోమనాథులు, అభ్యుదయ సాహిత్యానికి పునాదులు వేసిన వేమన, వీరబ్రహ్మంలు అరసంకు ఆదిగురువులని అన్నారు. అభ్యుదయ సాహిత్యం అస్తిత్వ ఉద్యమాలను కూడా సొంతం చేసుకున్నదని, మార్క్సిజమే పరిష్కారమని, మార్క్సిస్ట్ ఐడియాలజీ భూమికగా సాగుతున్న గతి తార్కిక భౌతిక వాదం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అన్నారు. సామ్యవాద సమాజ స్థాపనకు అభ్యుదయ రచయితలు కృషి చేయాలని ఏనాటికైనా శ్రమ చేసే వాళ్లది విజయమని, ప్రపంచ కార్మికులారా ఏకం కండని నినాదమే పరిష్కారమన్నారు. శ్రామికులే ప్రపంచ నిర్మాతలు అనే సత్యాన్ని మాక్సింగోర్కి ఏనాడో చెప్పాడని అన్నారు. అంతేకాకుండా ఈ సమాజాన్ని చేతనైతే ఒక ఇంచు ముందుకు కదిలిస్తాను, లేదంటే ఇక్కడే ఉంచుతానని వెనక్కి మాత్రం నెట్టనని ప్రకటించిన అంబేద్కర్ ఆశయాలను సైతం ప్రగతిశీల కవులు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 90 ఏళ్ల తెలుగు సాహిత్యం అనేక ఆటుపోట్లకు గురైందన్నారు. అయితే అభ్యుదయ సాహిత్య వికాసం మాత్రం దేదీప్యమానంగా కొనసాగిందని, ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేసిందని అన్నారు. సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యం అనేక పాయలుగా చీలి సమాజాన్ని పురోగామిశగా తీసుకువెళ్లిందని అన్నారు. అభ్యుదయ సాహిత్యానికి సంఘర్షణ కొత్త కాదని అన్నారు. మొదటి సెషన్‌కు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త ఎస్‌వి.సత్యనారాయణ తెలంగాణ విమోచనోద్యమంపై ప్రసంగించారు. అభ్యుదయ సాహిత్య విమర్శపై తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కరిమిండ్ల లావణ్య, అభ్యుదయ నవలపై కెపి అశోక్ కుమార్లు మాట్లాడారు. అభ్యుదయ కథపై డాక్టర్ ఎం. హరి కిషన్ అభ్యుదయ నాటకంపై డాక్టర్ వింధ్యావాసిని దేవి, అభ్యుదయ కవిత్వంపై కెంగారమోహన్ పత్ర సమర్పణ చేశారు. సభను సాహిత్య అకాడమీ ఆఫీసు ఇంచార్జ్ చంద్రశేఖర్ రాజు ప్రారంభించారు. సభలో అరసం నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, సయ్యద్ జహీర్ అహ్మద్, ప్రేమ్ కుమార్, కవులు ఎస్‌డివి అజీజ్, తెలుగు వెంకటేష్, మారుతి పౌరోహితం, శర్మ, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

# శనివారం ప్రభుత్వ ఉద్యోగులకు సెలవా...?

- వారంతపు రోజు విధులకు డుమ్మా
- ప్రజలకు తప్పని తిప్పలు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**ప్రజాశక్తి -ఆలూరు**

జిల్లా సరిహద్దులో ఉన్న ప్రభుత్వ మండల కార్యాలయాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం సెలవుగా మారింది. ఇది అధికారికంగా కాకపోయినా అనధికారికంగా జరుగుతున్న తంతుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే ఏడాది జనవరి నుండి ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెబుతుండగా కింది స్థాయి ఉద్యోగుల్లో మాత్రం ఎలాంటి భయం కనిపించడం లేదు. ఈనెల 20న నియోజకవర్గ కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలైన ఏ ఒక్క ఉద్యోగి విధుల్లో లేరంటే శనివారం రోజు ఎలా పనిచేస్తున్నారో అర్థమౌతుంది. ఇలాంటి పరిస్థితులు సరిహద్దు మండలాలైన చిప్పగిరి,హాలహర్వి, హొళగుందలో కనిపిస్తున్నా యనే విమర్శలు ఉన్నాయి. జిల్లా సరిహద్దు మండలాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు డివిజన్, జిల్లా కేంద్రాలలో కాపురం ఉంటున్నారు. ప్రతి రోజు వందలాది కిలోమీటర్లు ప్రయాణించి ఉద్యోగం చేస్తుండడం వల్ల ఉద్యోగ నిర్వాహణ భారంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితిలో శనివారం వచ్చిందంటే ఆదివారం కలసి రెండు రోజులు సెలవు ఉంటుందని ఉద్దేశంతో చాలా మంది ఉద్యోగులు డుమ్మా కొడుతున్నారు. గ్రామాలలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు కూడ చాలా మంది మధ్యాహ్నం 12 గంటలైనా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. కార్యాలయంలో విచారిస్తే సార్ క్యాంప్ కెళ్లారు, మేడం మీటింగ్‌కు వెళ్లిందని సాకులు చెబుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదనే విషయాలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. బాధిత ప్రజలు మండల కేంద్రాలలో తమ సమస్యలను తెలుపుకొనేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే సార్ క్యాంప్‌కెళ్లారని మీ గ్రామ సచివాలయానికి వెళ్లండని, పై అధికారి రాలేదు సోమవారం రమ్మని చెప్పడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆలూరు తహశీల్దార్ కార్యాలయం

ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు

**పొలం పనులకు వెళ్లకుండా వస్తే**
**- మురికిహాళ్ల వెంకటేష్ రైతు**

రీసర్వే లో భు సమస్య పరిష్కరించుకొనేందుకు రెవెన్యూ అధికారులు పిలిస్తే పొలం పనులు వదులుకొని వచ్చాను. తనకు ఇబ్బందిగా ఉన్నప్పటికీ కార్యాలయానికి ఉదయం 11గంటలైన ఏ ఒక్క అధికారి రాలేదు. ఇలా ఐతే మేము పనులు ఎలా చేసుకోవాలి.

# రెండు చుక్కలతో పోలియోను తరిమి కొడదాం

## - ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

రెండు చుక్కలతో పోలియోను తరిమి కొడదామని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలోని ఆయన స్వగృహంలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమన్నారు. 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డాక్టర్ల విభాగం అధ్యక్షులు ధశరధరెడ్డి వైసిపి మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆదోనిరూరల్ :** మండలం పరిధిలో ఆరెకల్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి 5ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పోలియో నివారించ డంలో అందరూ భాగస్వామ్యం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

**హోళగుంద:** హోళగుంద మండలంలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేశారు. 7000 మంది చిన్నారులకు గాను 6,586 చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం ప్రాథమిక వైద్య అధికారిని బిందు మాధవి ఆధ్వర్యంలో సిహెచ్ వ చంద్రశేఖర్ హెల్త్ సూపర్వైజర్లు నాగేంద్ర, కరీం, ఆశ, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న బాలనాగిరెడ్డి

**చిప్పగిరి :** చిప్పగిరి మండలంలోని 13 పంచాయతీలకు గాను 22 బూత్‌లలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం తొలి రోజునే 93 శాతం పూర్తయిందని ప్రభుత్వ డాక్టర్ అఫ్రోజ్ జహన్ తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా నేమకల్లు గ్రామంలో సచివాలయ కార్యాలయంలో చిన్నారికి పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. మండలంలో మొత్తం 4616 పిల్లలకు గాను తొలి రోజున 4292 పిల్లలకు పోలియో చుక్కలను వేశామన్నారు. ఏడు శాతం పిల్లలకు కూడా రెండు రోజులలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగు తుందన్నారు. స్టాఫ్ నర్స్ చంద్రకళ ఏఎన్ఎం గాయత్రి రామ్మోహన్ అంగన్వాడి టీచర్లు బాల రంగమ్మ, వన్నూరుబి, పార్వతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన చిప్పగిరిలో సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, సర్పంచ్ గోవిందరాజులు, టిడిపి కన్వీనర్ కొండా పురుషోత్తం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

**పోలియో కార్యక్రమం విజయవంతం**
**- వైద్యాధికారిని రేవతి**

**నందవరం** : పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగిందని డాక్టర్ రేవతి తెలిపారు.ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. మండలంలో వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లుపల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడంలో పూర్తి సహాయ సహకారాలు అందించారని ఆమె తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్య సిబ్బంది తమ సేవలను అందించారని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పోలేయో చుక్కలు వేయించడానికి ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. 34 కేంద్రాలలో 7189 పిల్లలు రావాల్సి ఉంది. అందులో 6489 పిల్లలు పోలేయో చుక్కలను పొందారు. ఇంకా 10 శాతం మంది పిల్లలు పోలియో చుక్కలను పొందలేన్నారు. రెండు రోజులు ఇళ్ల దగ్గరికి వెళ్లి వారికి కూడా పోలియో చుక్కలు అందిస్తామని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి నూకరాజు పాల్గొన్నారు.

ఆదోనిరూరల్ : ఆరేకల్‌లో పోలియో కార్యక్రమం

హోళగుంద:లో పోలియో కార్యక్రమం

చిప్పగిరిలో, నందవరంలో పోలియో కార్యక్రమం

# కొత్త క్యూలైన్‌కు సన్నాహాలు

**ప్రజాశక్తి-మంత్రాలయం :** మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల కోసం కొత్త క్యూలైన్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆదేశాల మేరకు శ్రీ మఠం ముందు భాగంలో శ్రీమధ్వమార్గ కారిడారు లో గ్రామ దేవత మంచాలమ్మ వద్ద నుంచి శ్రీమఠం ప్రధాన ఆర్చి నుంచి క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ మఠం సిబ్బంది, పీఠాధిపతుల వ్యక్తి గత సహాయకులు హరి నాథ్ సిఐ రామాంజులుకు వివరించారు. స్వామి వారి దర్శంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే తపనతో పీఠాధిపతులు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఆలూరులో బ్రాహ్మణి జన్మదినాన కేక్ కట్ చేస్తున్న పార్టీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి

# ఘనంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుక

**ప్రజాశక్తి -ఆలూరు:** ఆలూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆమె ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య సాగింది. జనసేన కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కురువ ఈరన్న, టిడిపి మండల కన్వీనర్ కటారి కొండ శీనప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు జగన్

## -జన్మదినవేడుకల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజల్లో గుర్తింపు పొందారని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి కొనియాడారు. ఆదివారం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా వైసిపి మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సివి. విశ్వనాథ్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు దశరథ రెడ్డి, పెట్రోల్ బంకు శీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైసిపి మండల ఉపాధ్యక్షులు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గుడేకల్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులు శాలువతో సన్మానించిన అనంతరం చెట్నేహాళ్లి గ్రామ సర్పంచ్ అంజినయ్య, ఎంపీటీసీ రామాంజనేయులు, అల్లింగప్ప, గంగుల మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.


వైఎస్ జగన్ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, తదితరులు

దేవనకొండ : జగన్ జన్మదిన వేడుకలో కంగాటి శ్రీదేవి

**దేవనకొండ :** వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ర్యాలీగా వచ్చి బస్టాండ్ సమీపంలోని మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచుకుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పత్తికొండకు, దేవనకొండ, రహదారి నుండి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జడ్పిటిసి కిట్టు, వైసిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, హంపిరెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, రాజారెడ్డి, హనుమంతరెడ్డి, నారాయణరెడ్డి ఎర్రగోటి అంజి, కొత్తపేట బాబు, పాలకుర్తి ప్రతాపు, పల్లె దొడ్డి చంద్రన్న, గుండు రంగస్వామి, టోపీ యూసుఫ్, ఎంపిటిసిలు సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చిప్పగిరి :** వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల ను ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి సోదరుడు శ్రీరాములు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సర్వర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ యందు మండలంలోని తదితర గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి ఘనంగా నిర్వహించారు. గురు గోపాల్, కొండ పెద్దన్న, దౌల్తాపురం చిన్న షేకన్నా, ఏరూరు వెంకటేష్, మహానంది, దామోదర, చిప్పగిరి వినోద్ కుమార్, డేగల పాడు మంజు, షేకన్న, ఆంజనేయలు, నెట్టి,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**కౌతాళం:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కౌతాళంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వైస్సార్సీపీ కౌతాళం మండల అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద చారి కో ఆప్షన్ నెంబర్ మాబు సాబ్, వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ సర్కిల్లో కేక్ ను కట్ చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు బాలింతలకు వారు బ్రెడ్లు, పండ్లు ఫలహారలను అందించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ బుజ్జీ స్వామి, సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్కరీ తిక్కయ్య, వడ్డే రామన్న, సమ్మద్, లింగారెడ్డి, ఉమపతి, నర్సారెడ్డి, ఇద్రుస్, ప్రహ్లాద రెడ్డి, చూడి రమేష్, రామకృష్ణ, పూజారి లింగన్న, సూగురప్ప చిన్న ఉసేనే, అంజి ఖాదర్ లింగ, యాలి కాసిం, ఉలిగప్ప, సుధాకర్, ఎంపీటీసీ ముఖన్న పాల్గొన్నారు.

కౌతాళం: జగన్ జన్మదినాన కేక్‌కట్ చేస్తున్న వైసిపి నాయకులు

చిప్పగిరి: జగన్ జన్మదిన సంబరాల్లో వైసిపి నాయకులు

**ADONI MUNICIPALITY**

**e-Procurement Tender Notice**

**Roc.No.38/2025-26-E1** **Dated : 16-12-2025.**

invites Tender Notice under 15th FC 2023-24 Funds and SAC Funds

Down loading Start date and Time : 22.12.2025 @ 10.00 AM

Down loading End date and Time : 30.12.2025 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in.**

or Cell No.98499 05859

**Commissioner,**
**Adoni Municipality.**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, గౌ. హెచ్.కె. శ్రీదేవి, భర్త: ఏ.వెంకటేశ్వర్లు, ఇంటి నెం. 1/3520-1, రాఘవేంద్ర కాలనీ, రెవిన్యూ వార్డ్ నెం.1,యెమ్మిగనూరు పట్టణం, కర్నూలు జిల్లా. ఎమ్మిగనూరులో నివాసం ఉండే వారు, తేదీ: 27.05.2017 (డాక్యుమెంట్ నెం. 3107/2017) క్రింద వివరించిన షెడ్యూల్ ఆస్తికి సంపూర్ణ హక్కుదారురాలై ఉన్నాడు. క్రింద తెలిపిన షెడ్యూల్ ప్లాట్ యజమానులైన (1) K. నరసింహారావు. (2) అరెకటికె చిన్న నరసింహారావు, (3) కటిక ఎర్రన్న (4) అరెకటిక లక్ష్మీబాయి గుడికల్ గ్రామము,ఎమ్మిగనూరు గ్రామము, కర్నూల్ జిల్లా వాసులనుండి కొనడం జరిగినది. అయితే ఇందుకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 12/2008 యెమ్మిగనూరు నుండి కర్నూల్ కి ప్రయాణం చేసేటప్పుడు పోగొట్టుకున్నారు, వెతికారు కానీ దొరకలేదు. ఇప్పుడు పైన తెలిపిన హెచ్.కె. శ్రీదేవి SBI RASMECC KURNOOL వారి నుండి పైన తెలిపిన లింక్ డాక్యుమెంట్ లేకుండా హోమ్ లోన్ తీసుకోవాలి నిర్ణయించుకున్నారు. కావున దానికి సంబంధించిన ఆక్షేపణలు ఉన్న ఎడల 15 రోజుల లోపల క్రింద తెలిపిన అడ్రస్ కి కానీ సెల్ నెం.కి తెలుపవలెను. లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించవచ్చును.

షెడ్యూల్: కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ పరిధిలో, ఎమ్మిగనూరు పట్టణంలో సర్వే నెం.281 లో గల, 111 చదరపు గజముల విస్తీర్ణం గల ఓపెన్ స్థలం.

కొలతలు: తూర్పు నుండి పడమరకు 37 అడుగులు ఉత్తరం నుండి దక్షిణానికి 27 అడుగులు

మొత్తం విస్తీర్ణం : 990 చదరపు అడుగులు లేదా 111 చదరపు గజములు.

సరిహద్దులు: తూర్పు : రత్న ప్రసాద్ గారి ఇల్లు, పడమర బోయ మంజునాథ్ గారి స్థలం,
ఉత్తరం: బోయ హనుమంతప్ప గారి ఇల్లు మరియు ఇంటి నెం. 1/3519 దక్షిణం రోడ్డు.

సం/- డి. మల్లికార్జున అడ్వకేట్ B.COM, B.L
ఇంటి నెం.1/1930 గాంధీ నగర్, ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా. ఆంధ్రప్రదేశ్.
Cell No. 9440606525

# గుడిసె ఆదికృష్ణమ్మకు అభినందన

**ప్రజాశక్తి-ఆదోని**

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలుగా ఆదోనికి చెందిన గుడిసె ఆదికృష్ణమ్మ నియమించారు. ఆదివారం ఆమె నివాసంలో అభిమానులు పార్టీ నాయకులతో సందడిగా మారింది. పూలమాల,శాలువాలతో ఆమెను సన్మానించారు. ఎమ్మెల్యే పార్థసారథి, కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె గృహానికి చేరుకొని అభినందనలు తెలిపారు. టిడిపి బలోపేతానికి 20 ఏళ్లుగా గుడిసె ఆదికృష్ణమ్మ అహర్నిశలు కృషి చేశారని నాయకులు కొనియాడారు. తనను జిల్లా అధ్యక్షురాలుగా ఎంపిక చేసినందుకు పార్టీ అధినేత చంద్రబాబుకు, యువ నాయకుడు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. కార్యకర్తలు నాయకులు అందరికీ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.


ఆదికృష్ణమ్మను అభినందిస్తున్న స్థానిక టిడిపి నాయకులు

# మైనార్టీలకు సముచిత న్యాయం కల్పించాలి

## - జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చి మార్పు చేయడం సరికాదు

**ప్రజాశక్తి -దేవనకొండ**

కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు సముచిత స్థానంకల్పించాలని, జిల్లాఅధ్యక్ష పదవి మైనార్టీలకు గత రెండు రోజుల క్రితం టిడిపి అధిష్టానం ముందుగా ప్రకటించి ఆదివారం మరో సామాజిక వర్గానికి కేటాయించడం బాధాకరమని టిడిపి మండల మైనార్టీ నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, టిడిపి మండల కో కన్వీనర్ రాజాసాబ్, నాయకులు బేల్దారు యూసుఫ్, చాంద్‌బాషా, మస్తాన్, డిష్ సుభాన్, బేల్దారు సుభాను, రెహమాన్ పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా టిడిపి అధ్యక్ష పదవి ముందుగా ప్రకటించడంతో సముచిత న్యాయం జరిగిందని సంతోషించగా ఉన్న రెండు రోజులకే మార్పు చేయడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తులోనైనా టిడిపి అధిష్టానం మైనార్టీ వర్గాలను గుర్తించాలని కోరారు.

**IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI**
**I.A.No.669/2024 IN M.V.O.P.No.49/2022**

Y. Lakshmi and 2 Others. ...Petitioners
VS
Yedlapalli Ramesh and 2 Others ...Respondents

**NOTICE TO THE RESPONDENTS NO.2 and 3.**

To,
**RESPONDENT NO.2:-**
M/S Shriram General Insurance Company Ittd., R/by its Manager, D. No. 40/384, S. No. 16,17 and 18, 1st Floor, Ucon Plaza, Vidhya Nagar, Kurnool. Andhra Pradesh. Pin: 518001.
**RESPONDENT NO.3:-**
B. Prabhakar S/O B. Sathya Reddy, Hindu, Major, driver of lorru bearing No. AP 39X 6836, H.NO. 5-63, S.C.Colony, Tudicherla village, Jupudu Bungalow mandal, Kurnool dist.

Whereas the above named petitioners have filed a petition Under Section 166 (1)c of the Motor Vehicles Act for claiming compensation against you for the death of the deceased Yerukula Venkataramudu, who died in the accident. You are hereby required to appear before this Hon'ble court on **08.01.2026 at 10.30 AM** either in person or through an advocate, and file your objections, if any to the said claim petition, please note that if you file to appear and answer the petition, the matter will be decided exparte.

**(By Court Order)**
**V. Lakshmaiah,** B.Com. B.L., Advocate, Yemmiganur - 518 360. Kurnool Dist.

# బిసి సంక్షేమ జిల్లా అధికారినిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - ఆదోని**

బీసీ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో అక్రమాలకు తెర లేపుతున్న కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ అధికారినిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పట్టణంలో సిఐటియు కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నెల మామూళ్ల మత్తులో, కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని ఉండడంవల్ల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు సక్రమంగా లేని పరిస్థితి ఉందన్నారు హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నెల మామూలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అవినీతి అక్రమాలపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. బంధుప్రీతి, సామాజిక వర్గం ప్రీతి, మత ప్రీతి బహిరంగంగా చూపుతూ ఉద్యోగులను ఇబ్బందులు గురిచేసినట్లు తెలిసిందన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులకు ఇంచార్జిల పేరిట, డెప్యూటేషన్‌ల పేరిట లక్షల రూపాయలు వసూలు చేసి, నిబంధాలుకు విరుద్ధంగా, సొంత సామ్రాజ్యంగా భావించి ఇష్టారాజ్యంగా డెప్యూటేషన్‌లు, పూర్తి అదనపు బాధ్యతలు, ఇంచార్జిలు ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు, జగన్, ఉత్తేజ్, మణికంఠ పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# విద్యను ప్రైవేటీకరణ చేయొద్దు

**ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్**

విద్యను ప్రైవేటీకరణ చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు నగరంలోని స్థానిక బ్రహ్మారెడ్డి హాస్పిటల్ లోని సమావేశ భవనంలో పిపిపి 2025పై వర్క్ షాప్ నిర్వహించారు. ఎఐఎస్ఇసి రాష్ట్ర అధ్యక్షులు కె.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగినవర్క్ షాపులో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవిందరాజులు, రామసేషయ్య, వెంకటరెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు విద్యను అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఇపి 2025ను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రతివాదికి నోటీసులు**
**మహా రాజశ్రీ కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారి కోర్టులో : కర్నూలు**
**Tr.O.P.No. 38/2025**

ఈ.హరిశ్చంద్రా రెడ్డి. ...పిటిషనర్
-Vs-
W. సునీల్ కుమార్ రెడ్డి
యం. శశికాంత్ రెడ్డి. ...రెస్పాండెంట్

**నోటీసు**

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదికి తెలియజేయడ మేమనగా, వాది పైన తెలిపిన ఘనమైన న్యాయస్థానములో మీపైన దావా దాఖలు చేసినారు. సదరు దావా లో మీకు కోర్టు ద్వార నోటీసులు పంపినను మీరు అట్టి నోటిసులు తీసుకోనందున ఘనమైన కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వార మీకు నోటిసులు అందజేయుటకు ఉత్తర్వు జారి చేసినారు. కావున మీరు ఈ నోటిసు చూసిన వెంటనే క్రింద తెలిపిన తేది నాడు ఉదయం 10 గంటలకు నేరుగా గాని న్యాయవాది ద్వార గాని హాజరై మీ అభ్యంతరాలను తెలుపుకోగలరు.

**వాయిదా తేదీ : 07-01-2026**

**ప్రతివాది చిరునామా:-**
యం. శశికాంత్ రెడ్డి,
S/o యం.వెంకట రెడ్డి,
R/o: ఫ్లాట్ నెం .401, నాలుగో అంతస్తు,
శ్రీ బాలాజీ నివాస్ అపార్టుమెంటు, కేశవ రెడ్డి స్కూలు దగ్గర, మారుతి నగర్, వి. ఆర్. కాలని,
కర్నూలు సిటి, జిల్లా

వాది తరుపు న్యాయవాదులు:-
**డి. భాస్కర రెడ్డి,**
**డి. సత్య నారాయణ రెడ్డి**, కర్నూలు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, M/s HINDUSTAN PETROLEUM CORPORATION LIMITED (A Govt. of India Enterprise) represented by its Senior Regional Manager - Retail, PEDAPALLE (VILLAGE), SIDHOUT (MANDAL), BAKHRAPETA, KADAPA - 516247, Y.S.R. Kadapa District, I issue this Public Notice as follows:

That my client Corporation proposes to take on lease the scheduled land owned by Sri Achukatla Kasim Vali and Sri Achukatla Ali Basha (Brothers), sons of Sri.Achukatla Gudu Sab. Therefore, it is hereby called upon the public that if any person(s) having a better claim of right, title, possession or interest etc. than Sri Achukatla Kasim Vali and Sri Achukatla Ali Basha over the schedule land, should submit his/her written objection(s) along with supporting documents to the undersigned within 30 days from the date of publication and if no objection is received within stipulated period, my client-Corporation would construe that there were no objections and would take the scheduled land on lease and that Corporation will not entertain any further objection(s).

**SCHEDULE PROPERTY**

All that is a land admeasuring an extent of 1124.11 Sq. mtrs in Sy. No. 103-2B-2B1A and 103-2B-2B2-A1 at Pattikonda Village & Mandal, Kurnool District.

**Boundaries:**
North : Land of Atchukatla Khasim Sab,
South : Rastha
East : Lands of Kandimetu Khaja & Jonnagiri Bheemanna
West : Land of Ahammed Hussain (in between Black Soil Land)

**M.BABU SAHEB,**
Advocate,
Room No.1, Upstairs,
Revenue Buildings,
Court Premises,
Adoni-518 301,
Kurnool District.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL**
**ARC/KNL NO 31 / 2025**

Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. ...Disputant
Vs
Mr.P.Prasad Rao & Others. ...Opponents

**NOTICE TO OPPONENTS TO 1 TO 5**

1) P.Prasad Rao S/oP.Nagendra Rao aged 53 years, working as a Technicial Assistant Deputy Director Sericuiture Collector Complex, Kurnool Hno;46-675-a-2, Opp; Gattiah School Budhawarpata, Kurnool (Dist)
2) N.Ram Prasad S/o N.Swamanna aged 52 years, working as a S.G. Teacher M.p.p. School (HW) Parla Village, Kallur (Mandel) Kurnool Dist. Residence Address Hno;.Mig, 14 Housing Board Colony Abbas Nagar, Kurnool( Dist)
3) S.Masood Ahammed S/o S.Khaleel Ahmmed aged 51 years, Working as a Library Asst Z.P.H. School Peddapadu(Vi), Kallur (m)Kurnool Dist. Residence Address Dno; 41-305 Kotha Peta Kurnool (Dist)
4) B.Thyaga Raju S/o.B.Savaranna aged 57 years, working as a S.G.Teacher, M.p.p.School Ryalampadu (v)Alampur (m) J.Gadwal (Dist). Residence AddressDno: 27-38, Near Santha Market Alampur(Md), J.Gadwal (Dist). Telangana state.
5) P.Mounika W/o P.Prasad Rao Aged 41 Years Hno: 46-675-A-2, Opp: Gattiah school,Budhawarpata, Kurnool (Dist) ….OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 65,125,-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.

**Deputy Registrar of Chits, Kurnool**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL**
**ARC/KNL No 29 / 2025**

Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. …Disputant
Vs
Mr.K.Sreenivasulu & Others. …Opponents

**NOTICE TO OPPONENTS TO 1 TO 5**

1) Mr. K.Sreenivasulu S/O K.Chinna Madanna aged 57 years, working as a L.F.L H.M.m.p.p. School Vandagal (p) Kosige (m) Kurnool Dist. Residence Address Hno;-50-771-AN2, Devanagar, Kurnool Dist.
2) M.ChennaiahS/O M.Pullaiah aged 54 years, working as aL.m.f.H.m.Mp.p.School,SC ColonyUlchala(p) Kurnool Dist. Residence Address Hno 82/134, Shareen Nagar, Kurnool Dist
3) A.Prasad S/o A.Pedda Pullanna aged 57 years, Working as a L.f.L Hm. M.p.p. School Sajjala Gudem (p) Kosigi (m) Kurnool Dist. Residence Address H.no 45-24-2-E Ashok Nagar, Kurnool Dist.
4) M.Narasimha Reddy S/o.M.Narasimha Reddy aged 56 years, Working as a Gendral Attendant State Bank of India,Central Plaza, Budhawarpet , Kurnool Dist. Residence Address H.no : 45-141-A1, Near Elit School, Narasimha nagar, Kurnool Dist.
5) S.Prabhudas S/o.S.Rathnam aged 41years, Working as a S.G.T. M.p.p.School Shakunala (p) Orvakal (m) Kurnool Dist. Residence Address H.no: 64-42-E1, Lakshman Singh Tagoru Colony, Behind Munsif Court, Kurnool Dist ...OPPONENTS

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 2,43,719-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.

**Deputy Registrar of Chits, Kurnool**

# సమస్యల వలయంలో 'కెజిబివి'

- వేధిస్తున్న తాగునీటి సమస్య
- పాఠశాల ముందే చెత్తకుప్పలు
- నత్తనడకన అదనపు గదుల నిర్మాణ పనులు

**ప్రజాశక్తి - వెలుగోడు**

**వెలుగోడు మండలంలోని కస్తూరిబా పాఠశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. తాగునీటి సమస్యతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క పాఠశాల ముందే చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రత నెలకొనడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. అలాగే పాఠశాలలో తరగతులు పెంచారు కానీ అందుకు తగ్గట్టు గదుల నిర్మాణం చేపట్టినా పనులు నత్తనడకన సాగుతున్నాయి.**

వెలుగోడు మండలంలోని కస్తూరిబా పాఠశాలను 2015లో ప్రారంభించారు. పాఠశాలలో వివిధ గ్రామాలకు చెందిన 242 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో పాఠశాలకు సంబంధించి 191 మంది, కళాశాలకు సంబంధించి 51 మంది విద్యార్థినిలు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల ప్రారంభం అప్పటి నుండి నేటికీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ముఖ్యంగా తాగునీటి సమస్యతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల నిర్మాణంలో ఉన్న సమయంలో సమీప దూరంలో ఉన్న వన్-ఆర్ కాలువ దగ్గర బోరు వేసి అక్కడ నుండి పైప్ లైన్ తెచ్చి స్కూలుకు కనెక్షన్ ఇచ్చారు. పైప్ లైన్ నాసిరకం నిర్మాణం ఉండడంతో అదిరోనే నిలిచిపోయింది. అక్కడ దాని ఆనవాళ్లు బోరు ఇప్పటికీ ఉంది. ప్రస్తుతం వెలుగోడు పంప్ హౌస్ ద్వారా వేంపెంట, గుంతకందాల గ్రామ ప్రజల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ద్వారా కనెక్షన్ తీసుకొని విద్యార్థులకు నీరు అందించాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. పంప్ హౌస్ దగ్గర మోటర్ రిపేరు అయిందంటే విద్యార్థులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ప్రత్యామ్నాయంగా నీటి వసతి లేకుండా పోతోంది. అలాగే పాఠశాలలో ఎఎన్ఎం లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. స్కూలుకు సంబంధించిన డ్రెయినేజీ నీళ్లు స్కూల్ బయట వెలుగోడు-వేంపెంట ప్రధాన రహదారి వైపు మళ్లించారు. స్కూల్ అయిపోయాక ఆటోల కోసం వేచి ఉన్న టీచర్లు వాహనదారులు, విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులు మురుగునీటి వాసనకు ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ ముందే వివిధ వ్యర్థాలతో కూడిన చెత్తకుప్పతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాఠశాలలో ప్రధానంగా విద్యార్థులకు తరగతి గదుల సమస్య వేధిస్తుంది. పాఠశాలలో తరగతులను పెంచారు కానీ విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులను నిర్మించలేదు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ నెలలో నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను లేవనెత్తారు.

కస్తూర్బా పాఠశాల

స్కూల్ ముందు ఉన్న చెత్త కుప్పలు

చెడిపోయిన బోరు

### సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

కెజిబివిలో నెలకొన్న సమస్యలు ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. ముందుగా మీరే పాఠశాలలో నెలకొన్న సమస్యలను మా దృష్టికి తెచ్చారు. మీకు ధన్యవాదాలు. ఇంజనీర్లను పంపించి అక్కడ డ్రెయినేజీ సమస్య, తాగునీటి సమస్య, తరగతి గదుల సమస్యలపై వివరాలు తెలుసుకుంటాం. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

**- నిత్యానంద రాజు, ఎపిసి, నంద్యాల.**

### కెజిబివిలో తాగునీటి సమస్య వాస్తమే

కస్తూరిబా పాఠశాలలో తాగునీటి సమస్య ఉన్నది వాస్తవమే. సమస్యను పరిశీలించాం, వేంపెంట, గుంతకందాల గ్రామాలకు తాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ద్వారా ప్రస్తుతం నీటి వసతి ఉంది. అదనంగా గతంలో ఉన్న వన్ఆర్ కాలువ దగ్గర బోరును రిపేర్ చేయించి ఇక్కడ నుండి నీటిని స్కూలుకు పంపడం ద్వారా నీటి సమస్య పరిష్కారానికి చక్కటి మార్గం చూపినట్లు అవుతుంది. దీనిపై త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

**- జయపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ**

### పాఠశాలలో ఎఎన్ఎంను నియమించాలి

కెజిబివి పాఠశాల పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాఠశాలలో ఎఎన్ఎంను వెంటనే నియమించి విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలి.

**- మహమ్మద్ రఫీ, సిపిఎం నాయకులు.**

ఎస్సై జయప్పను సన్మానిస్తున్న టిడిపి నాయకుడు బండారు బాలరాజు

## ఎస్ఐను కలిసిన టిడిపి నాయకులు

**ప్రజాశక్తి - రుద్రవరం**

రుద్రవరం నూతన ఎస్ఐ జయప్పను టిడిపి మండల నాయకుడు బండారు బాలరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలిశారు. ఎస్ఐను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బండారు బాలరాజు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు అందిస్తామని ఎస్సైకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్‌లైన్ meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితిని వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు మొదట మండల, డివిజన్, మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావాలని సూచించారు. అలాగే కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు ఉదయం 9:30 గంటలకు జరిగే కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.

## నేడు కర్నూలు కలెక్టరేట్లో గ్రీవెన్స్

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్**

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదివారం వెల్లడించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ మండల , మున్సిపల్ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## అన్నదానానికి విరాళం

**ప్రజాశక్తి - పాణ్యం**

పాణ్యం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం కొత్తూరు సుబ్బరాయుడు స్వామి సన్నిధిలో ప్రతి ఆది, మంగళవారాలలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి కర్నూలుకు చెందిన మోహన కుమార్, గాయత్రి దంపతులు 69 వేల 116 రూపాయలు విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందన్నారు. త్వరలోనే శివాలయ నిర్మాణ పనులు పూర్తిచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వసతి గృహాలను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో దాతలు, దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆలయ ఈవో రామకృష్ణ విరాళం ఇస్తున్న దాతలు

## రెండు చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా : మంత్రి బీసీ

**ప్రజాశక్తి - బనగానపల్లె**

రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా ఇస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్నిమంత్రి ప్రారంభించారు అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. టంగుటూరు, పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సోయల్, మాధవి, మాజీ మండల అధ్యక్షులు అంబాల రామకృష్ణారెడ్డి, ఎస్ఆర్‌బిసి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ జిల్లెల్ల రాజశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు రహీం నాయక్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి బీసీ

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

**ప్రజాశక్తి - చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి జగ్గయ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండులోకి వచ్చే ప్రతి బస్సును క్షుణ్ణంగా పరిశీలించి 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులుంటే తప్పక వారికి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, ఎంసీఓ రాజ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి

## సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

నగర ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు కె. జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునేప్ప ,జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం ఈనెల 19 ,20 తేదీలలో సిపిఐ కర్నూలు 17వ నగర మహాసభలు ఘనంగా నిర్వహించామన్నారు. మొదటి రోజు సిపిఐ కార్యాలయం నుండి సి క్యాంప్ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహించామన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ హాజరయ్యారన్నారు. రెండవ రోజు 20న పెద్ద మార్కెట్ దగ్గర ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మండపంలో ప్రతినిధుల సభ నిర్వహించామన్నారు. ఈ సభలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి 17 రకాల సమస్యలపై 17 తీర్మానాలు చేశామన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. అందులో నగరంలో మంచినీరు, రోడ్ల , ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యాసర వస్తువులు ,కరెంటు చార్జీలు ఇంటి పన్నులు అనేక సమస్యల పైన కర్నూలు నగర సమగ్రాభివృద్ధి కొరకు పోరాటం చేయడానికి ఈ మహాసభలో పలు తీర్మానాలు చేసి ఆమోదించామన్నారు. అనంతరం నగర నూతన కమిటీని రాష్ట్ర జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరోసారి నగర కార్యదర్శిగా పి రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. నగర సహాయ కార్యదర్శులుగా సి.మహేష్, డి.శ్రీనివాసరావు జి.చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారను. నూతన కార్యవర్గ సభ్యులుగా వి.నాగరాజు, నల్లన్న, యు. భద్ర కుమారు ,భీసన్న, ఈశ్వర్ ,వెంకటేష్, సురేష్, అన్వర్, గిడ్డమ్మ , భారతి, రామచంద్ర ,అశోక్ ,కార్య వర్గ సభ్యులుగా కార్యవర్గానికి ఆహ్వానితులుగా ఆర్. కిట్టును ఎన్నుకున్నారు. నగర నూతన కౌన్సిల్ సభ్యులుగా 66 మంది , ఆహ్వానితులుగా ముగ్గురుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నానరు.

సిపిఐ నూతన నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి

## ఆదోని జిల్లా ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల దీక్ష

**ప్రజాశక్తి-ఆలూరు**

ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఆదివారం 1997-98 సంవత్సరం పూర్వ విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు. 10వ రోజుకు చేరుకున్న దీక్ష శిబిరానికి మద్దతు తెలుపుతూ కేఎల్.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు అనేది పశ్చిమ ప్రాంత ప్రజల న్యాయమైన హక్కు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని అభివృద్ధి కోసం జిల్లా ఏర్పాటు అత్యవసరమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శేఖర్, మహబూబ్ బాషా, షేక్షావలి, వేమన్న, రమేష్ బాబు, చంద్రశేఖర్ గౌడ్, కే.రాంప్రసాద్ పాల్గొన్నారు.

ర్యాలీగా వెలుతున్న జనసేన నాయకులు

## జనసేన బలోపేతానికి కృషి

**ప్రజాశక్తి - పాణ్యం**

జనసేన పార్టీని గ్రామీణ ప్రాంతాలలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పాణ్యం ఇంచార్జ్ చింతా సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం పాణ్యంలో మండల అధ్యక్షుడు జగదీష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు బస్టాండ్ నుండి పార్టీ కార్యాలయం వరకు జనసేన శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగదీష్ బాబు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచే వారిని గెలిపించుకునే బాధ్యత జనసేన సైనికులు, వీర మహిళలపై ఉందన్నారు. జనసేన సభ్యత్వాలను పెంచి గ్రామీణ స్థాయిలో పార్టీ పట్టును పెంచాలని గ్రామ నాయకులను కోరారు. కార్యక్రమంలో ఆవుల కర్ణ, ఆవుల ఉషారాణి, బిగ్‌బాస్ టైలర్, ట్రాక్టర్ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఖురాన్ కంఠస్థ పోటీలకు అనూహ్య స్పందన

**ప్రజాశక్తి - నంద్యాల**

ఎపి యునైటెడ్ ఫోరం ఫర్ కులానికి స్టడీస్ ఆధ్వర్యంలో జరిగే 11వ రాష్ట్ర బాలబాలికల ఖురాన్ కంఠస్థ జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్ ప్రతిభా పోటీలు జిల్లా కోఆర్డినేటర్ షోయబ్ జమాన్ అధ్యక్షతన స్థానిక అంటికోట మస్జిద్‌లో ఆదివారం జరిగాయి. జమాతె ఇస్లామీ హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న బాలబాలికలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సిఎం జక్రియా, కన్వీనర్‌గా, జడ్జిలుగా మౌలానా అబ్దుల్లా, మౌలానా హుసేన్, మౌలానా ముజీబ్ ఉమ్రీ, అబ్దుల్ వాహిద్, తయ్యిబ్, రియాజ్, సయ్యద్ జమీలుద్దీన్ వ్యవహరించారు.

బహుమతులు అందచేస్తున్న దృశ్యం

## అందం, ఆనందం కోసం క్రిస్మస్ డెకరేషన్ వస్తువులు

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

క్రిస్మస్ పండగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు తమ ఇండ్లను అందంగా అలంకరించుకునే ఆనవాయితీ ప్రతి సంవత్సరం కొనసాగుతోంది. అందులో భాగంగా కర్నూలు నగరంలోని ప్రధాన బుక్‌షాపుల తో పాటు ఎస్‌పి బంగ్లా సమీపంలోని కార్నర్‌లో ప్రతి సంవత్సరం డేవిడ్ అనే వ్యక్తి క్రిస్మస్ పండగ పురస్కరించుకొని 15 సంవత్సరాలుగా డెకరేషన్ వస్తువులను అమ్మకానికి పెడుతున్నామని తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ స్టార్స్ వంద రకాలు, క్రిస్మస్ ట్రీ, బ్యానర్స్, న్యూఇయర్ బ్యానర్స్, రీతు, సర్కిల్స్, బాల్స్, స్టార్స్, డెకరేషన్, మేరీ క్రిస్మస్ బ్యానర్లు, క్రిస్మస్‌కు సంబంధించిన ప్రతి వస్తువు ఇక్కడ అమ్ముతున్నామని తెలిపారు. క్రిస్మస్ ట్రీస్ రూ.వంద నుండి రూ.2000 వరకు మేరీ క్రిస్మస్ బ్యానర్లు రూ.200, డెకరేషన్లు రూ.50 నుండి రూ.150 వరకు, స్టార్స్ రూ.150 నుండి రూ.700 వరకు క్రిస్మస్‌కు సంబంధించిన ప్రతి వస్తువు దొరుకుతుందని తెలిపారు. పది రోజుల అమ్మే వస్తువులకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని తెప్పించుకునేవారు ఎక్కువ కావడంతో గిరాకీ తగ్గిందన్నారు. రోజుకు రూ.20 వేల వరకు గిరాకీ జరిగేది. ప్రస్తుతం రోజుకు రూ.8000 మాత్రమే ఉందన్నారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసి నాణ్యతలేని వస్తువులు కొనే కన్నా కళ్ళ ముందర చూసి నాణ్యమైన వస్తువులు మీకు నచ్చినవి కొనాల్సిందిగా క్రైస్తవ సోదరులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘంటసాల చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న దృశ్యం

## ఘంటసాల పాటల దాహం తీరనిది

**ప్రజాశక్తి - కర్నూల్ కల్చరల్**

ఎన్నిసార్లు విన్నా ఘంటసాల పాటల దాహం తీరనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కర్నూలు గాయకుల సంఘం ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి వేడుకలు టీజీవి కళాక్షేత్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళారత్న పత్తి ఓబులయ్య పాల్గొని ఘంటసాల చిత్రపటానికి పుష్పమాల వేసిన అనంతరం మాట్లాడారు. 1992లో కర్నూలు జిల్లా రంగస్థలం పుస్తకం తీసుకువచ్చామని, తిరిగి రెండో ప్రయత్నంగా సంగీత నాటక కళాకారుల చరిత్రను తీసుకువస్తానని తెలిపారు. కళాకారులకు పింఛన్లు, ఇంటి స్థలాల ఇప్పించడానికి నంద్యాల టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఆదివారం ఆమెను సన్మానించిన సందర్భంగా ఈ విషయం ఆమె దృష్టికి తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో వ్యాఖ్యాతగా ఇనాయతుల్లా, గాయని గాయకులుగా జ్యోతి, హబీబ్, మహమ్మద్ మియా, బీవీ ప్రకాష్, కిరీటయ్య, కురువ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాటలను ఆలపించారు.

## వికలాంగులకు వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీ పంపిణీ

**ప్రజాశక్తి - నంద్యాల**

వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో లయన్స్ క్లబ్ సభ్యులు కశెట్టి వేణుమాధవ్, కశెట్టి చంద్రశేఖర్, శిరిగిరి రమేష్‌ల సౌజన్యంతో ఇద్దరు వికలాంగులకు వినికిడి యంత్రాలు, ఒక చక్రాల కుర్చీ ఆదివారం పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గత పాతిక సంవత్సరాలుగా వికలాంగులకు నిరంతర సహకారం కొనసాగిస్తున్నారని అభినందించారు. దాతలు మాట్లాడుతూ వికలాంగుల సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపివి.రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, నిర్వాహక కార్యదర్శి వీరభరతుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వికలాంగులకు వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీ అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

## అధీనా స్కూల్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు నగర శివారులోని అధీనా పాఠశాలలో విద్యార్థిని మారెడ్డి వేదిక రెడ్డి అనుమానాస్పద మృతి చెందింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మారెడ్డి వేదిక రెడ్డి శనివారం రాత్రి స్కూల్ హాస్టల్‌లో మృతి చెందినట్లు తండ్రి అశోక్ కుమార్ రెడ్డికి వార్డెన్ సమాచారం ఇచ్చారు. ఆదివారం ఉదయం పాఠశాల హాస్టల్ వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు కూతురు శవంగా మారిపోయి ఉండడంతో తీవ్ర వేదనకు గురయ్యారు. పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి కర్నూలు తాలూకా పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని అనారోగ్యంతోనే మృతి చెందినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంటుంది. విద్యార్థిని అనుమానస్పద మృతిపై విచారణ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

విద్యార్థిని మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## జూనూతల, కొండమ్మ నాయుని పల్లెలో గ్రామ సభలు

**ప్రజాశక్తి - అవుకు**

అవుకు మండలంలోని జూనూతల, కొండమనాయునిపల్లె గ్రామాల్లో మండల అధికారుల బృందం ఆదివారం గ్రామ సభలను నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణ వేణి, తహశీల్దార్ మల్లికార్జున్రెడ్డిలు గ్రామసభలలో పాల్గొని ఈ రెండు గ్రామాలను అవుకు మండలం నుండి కొలిమిగుండ్ల మండలంలో చేర్చడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. రెండు గ్రామ సభలలో ప్రజలు తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. ప్రజాభిప్రాయ నివేదికల ప్రకారం ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని అధికారుల బృందం తెలిపారు. ఈ సభలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా బనగానపల్లె సిఐ మంజునాథ్ రెడ్డి, అవుకు ఎస్సై రాజారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

కొండమ నాయన పల్లెలో గ్రామసభను నిర్వహిస్తున్న అధికారుల బృందం

సీజైన వాహనాలతో ఎక్సైజ్ సిబ్బంది

## 23న వాహనాలకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 23న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. రాముడు ఆధ్వర్యంలో 23న మంగళవారం ఉదయం 10గంటలకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 9 వాహనాలకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధరావత చెల్లించి పాల్గొనాలని సూచించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్ఐ

వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి - ప్యాపిలి

రోడ్డు భద్రత ప్రజలందరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ నాగార్జున అన్నారు. పట్టణ బస్టాండ్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలకు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాలకు సీట్‌బెల్ట్ తప్పనిసరి అన్నారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పీయూసీ వంటి పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. అధిక బరువు, ఎక్కువ మందితో వాహనాలు నడపకూడదని సూచించారు. సరైన పత్రాలు లేని 25 బైకలను గుర్తించి స్టేషన్‌కు తరలించామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం క్షేత్రంలో శని, ఆదివారాలు సెలవు కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వేకువ జామున పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మ వార్ల దర్శనం కోసం ఆలయ క్యూలైన్లు, కంపార్ట్మెంట్లో బారులు తీరారు. ఉచిత, శీఘ్ర, అతి శీఘ్ర దర్శనానికి క్యూలైన్‌లు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది.

## యశోద హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - ప్యాపిలి

డోన్ పట్టణంలోని ప్రముఖ డాక్టర్ సుంకన్న ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్‌లో ఆదివారం అరుదైన శస్త్రచికిత్స చేశారు. దొరపల్లె గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ అనే మహిళకు కడుపులో 3.5 కేజీల అండాశయ కణితి, 2.5కేజీల ఫైబ్రాడ్ గడ్డలు తొలగించారు. శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన ప్రముఖ డాక్టర్లు సుంకన్న, చంద్రారెడ్డి, బాల సారయ్యలకు బాధితురాలి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవంలో ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణం కొణిదెల రోడ్డులోని శ్రీ రామచంద్ర మిషన్‌లో ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'ఒకే ప్రపంచం-ఒకే హృదయం'లో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, బాబురెడ్డి, మాండ్ర పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఐ మహేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

సిఐ మహేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వర్ రెడ్డిని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్పోర్ట్స్ సభ్యులు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. రాష్ట్రంలో ఏ స్టేడియంలో లేని విధంగా ఆత్మకూరు కెవికె స్టేడియంలో 8 రకాల క్రీడలు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడకు, క్రీడాకారులకు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, క్లబ్ గౌరవ అధ్యక్షుడు రేడియం నూర్, క్లబ్ కోశాధికారి పఠాన్, నాగూర్ ఖాన్, స్టేడియం శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచర్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో కుటుంబాలతో కలిసి ఉద్యమ పోరాటాలు చేస్తామని సిఐటియు జిల్లా నాయకులు జి.శేఖరాజి, జి వేణుగోపాల్ అన్నారు. ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా బేతంచెర్ల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో వారు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల కాలంగా రక్తం ధారబోసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ కోడ్‌లుగా జీవోలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకేసి 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 13 గంటల పని విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేసేంది దుయ్యబట్టారు. విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభల్లో ప్రతినిధులు, నాయకులు నిర్వహిస్తున్న ప్రణాళికలను ఆధారం చేసుకుని లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో పార్వతమ్మ, లక్ష్మి, కావేరి, ఉమామహేశ్వరి, షాహీనా, జాస్మిన్, యాస్మిన్, మానస, లక్ష్మీదేవి, లక్కీ పల్లవి, హేమలత, బాబి హేమంత్, షాను వాజ్, అజీమ్, దిశాన్ కుటుంబాలతో పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

నిరసన తెలుపుతున్న మాట్లాడుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భరత్ కాంప్లెక్స్‌లో టాటా మ్యాజిక్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుల సమావేశాన్ని వి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ మాట్లాడుతూ డిసెంబరు 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆటో కార్మికులు ఉన్నత చదువు చదివి ఉద్యోగ అవకాశాలు లేక ప్రయివేటు ఫైనాన్స్‌ల్లో ఆటోలు తీసుకొని ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులను ఆదుకుంటామని చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికుల బతుకులు వీధిన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులు ప్రయివేటు ఫైనాన్స్‌ల్లో కంతులు కట్టలేక ఆత్మహత్యలే శరణ్యమని అంటున్నారన్నారు. తక్షణమే ప్రయివేటు ఫైనాన్స్ వారు ఆటో కార్మికులపై ఎక్కువ ఒత్తిడి చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో టాటా మ్యాజిక్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కాజా, శ్రీను, నాయక్, మధు గౌడ్, వెంకటేశ్వర్లు, హుస్సేన్, మౌలాలి, మోతి, చాంద్బాషా, సురేష్, నయీమ్, రవి, తదితర టాటా మ్యాజిక్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి

జీవో కాపీలను దహనం చేస్తున్న నాయకులు, కూలీలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.నరసింహ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నంద్యాల మండలంలోని చాపిరేవుల, పోలూరు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జయన్న, శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జిరాంజి బిల్లును వ్యతిరేకిస్తూ ఉపాధి కూలీలతో బిల్లు ప్రత్రులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చాక జిల్లాలో సన్న, చిన్న కారు రైతుల బీడు భూములు ఉపాధి ద్వారా సాగులోకి వచ్చాయన్నారు. వలసలు కొంతవరకు తగ్గాయన్నారు. ఉపాధి హామీ చట్టం లేనప్పుడు గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉండేదన్నారు. ఉపాధి పనులు వచ్చాక గ్రామీణ అభివృద్ధి, ఆర్థిక వెసులుబాటు, పిల్లల చదువులు పెరిగాయన్నారు. పేదలకు బంగారు బాతుగుడ్డు లాంటి చట్టాన్ని పేరు మార్చి పొట్ట కొట్టడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబిజిరాంజి బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం రోజువారి కూలీ 307 రూపాయలు వస్తుండగా కొత్త బిల్లులో 240 రూపాయలు ప్రకటించడం బిజెపి ప్రభుత్వ దుర్మార్గమన్నారు. 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పని ముద్దు-జిరామ్‌జి బిల్లు వద్దు అంటూ జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలు అందరూ ఐక్యంగా ఉద్యమ బాట పట్టాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కృష్ణ, చింతలయ్య, సుబ్బారాయుడు, సుబ్బారెడ్డి. తులసి రెడ్డి, రాజన్న, చంద్రమ్మ, రామ లచ్చమ్మ, పర్వీన్, జుబేదా, ఎం.లక్ష్మ, సాలమ్మ, ఈశ్వరయ్య, నజూనూర్ బి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో 'గురు రాజా' విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న గురు రాజా విద్యార్థులు

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎనర్జీ కన్జర్వేషన్ వీడియో కాంపిటీషన్‌లో శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘనవిజయం ఓ ప్రత్యేకమైనదన్నారు. గత మూడు సంవత్సరాల నుండి వరుసగా రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన ఏకైక పాఠశాలగా శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ చరిత్ర సృష్టించిందన్నారు. విజయవాడలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్, రాష్ట్ర ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ ఎస్ నాగలక్ష్మి, మేనేజింగ్ డైరెక్టర్ ఎపి జెన్కో సీఈవో పి.పుల్లారెడ్డిలు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారన్నారు. సమాజానికి సందేశం ఇచ్చే వినూత్న ఆలోచనలతో రూపొందించిన వీడియో జూరీ సభ్యులను విశేషంగా ఆకట్టుకుందన్నారు. గురురాజా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను విద్యారంగంలోనే కాకుండా సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణలో కూడా ముందంజలో నిలుస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల విజయానికి ఆధునిక టెక్నాలజీతో కూడిన విధివిధానాలతో చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అనుమానితుల ఇళ్లల్లో పోలీసుల సోదాలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండలంలోని కడమల కాల్వ గ్రామంలోని అనుమానితుల ఇళ్లల్లో ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎనిమిది లిక్కర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రిస్టమస్ కానుకల పేరుతో మీకు వచ్చే మెసేజ్లను రిసీవ్ చేయకూడదని, ఓపెన్ చేయవద్దని సూచించారు. మెసేజ్లను ఓపెన్ చేస్తే మీ ఖాతాలో ఉన్న నగదు మాయమైపోతుందని, ఇది సైబర్ నేరగాళ్ల పన్నాగంగా ఆయన ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. పోలీసుల పేరుతో ఫోన్ కాల్ చేసి మీరు ఫలానా నేరంలో పాల్గొన్నారని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడుతూ అమాయకులైన వారి ఖాతాలను ఖాళీ చేస్తారని ఇలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఒయాసిస్ జనని యాత్ర

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఒయాసిస్ ఫెర్టిలిటీ దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఒయాసిస్ జనని యాత్ర గుంతకల్లు చేరింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, నాయకులు గుమ్మనూరు ఈశ్వర్, శ్రీనివాసులు, నారాయణ స్వామి హాజరై, ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. గుంతకల్లు తర్వాత ఈ జనని యాత్ర ఎమ్మిగనూరు, తమిళనాడు లోని కాంచిపురం, తిరువేర్కాడు, తిరువళ్ళూరు ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్ళనుంది. ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ, శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయని, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారని అన్నారు. నిపుణులను కుటుంబాలకు చేరువ చేసి, వారికి అవగాహనతో శక్తినిస్తున్న ఒయాసిస్ ఫెర్టిలిటీని అభినందించారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్, కో-ఫౌండర్ డాక్టర్ దుర్గ జి. రావు మాట్లాడుతూ సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఒయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోందన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సిఈఓ పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైందన్నారు. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరిస్తున్నామన్నారు. క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ డి విజయలక్ష్మి మాట్లాడుతూ మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించిందన్నారు. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో 'జ్వాలా' విద్యార్థుల ప్రతిభ

ట్రోఫీతో జ్వాలా హై స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - పాణ్యం

జిల్లాస్థాయిలో నిర్వహించిన ఖోఖో పోటీలలో పాణ్యం మండల కేంద్రంలోని జ్వాలా ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చాటి ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నారాయణ ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మొత్తం 12 చెట్లు పాల్గొనగా ఫైనల్‌లో గురురాజా, పాణ్యం జట్ల మధ్య జరిగిన హెూరాహెూరీ పోటీలో తమ పాఠశాల విద్యార్థినీలు చక్కని ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని అన్నారు. పిల్లల్లో కేవలం చదువే కాకుండా ఆటపాటలతో కూడా వారిని ఉన్నత స్థితిలోకి తీసుకురావచ్చని అన్నారు. గతంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో, దసరా వేషాలలో రేపు జరగబోయే దళిత దినోత్సవ వేడుకల్లో పాఠశాల విద్యార్థినిలు చూపుతున్న ప్రతిభ అమోఘమని, అందు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ, పాత ఎస్సీ కాలనీలలో, ఇతర కాలనీలో నివాసం ఉంటున్న పేద మహిళలకు ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రం సంస్థల అధినేత, జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షులు ముల్లా షబ్బీర్ అహ్మద్ ఆదివారం స్థానిక చక్రం కాంప్లెక్స్‌లో చీరలను పంపిణీ చేశారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని నూతన వస్త్రాలు కొనుగోలు చేయలేని వందమంది పేద మహిళలకు కులమతాలకు అతీతంగా చీరలను పంపిణీ చేశారు. యేసుక్రీస్తు జన్మదినం సంతోషంగా జరుపుకోవాలని పేదలకు చీరలు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో నూర్ భాషా, షేక్షా, చాంద్ బాషా, షరీఫ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న పారిశ్రామికవేత్త, ముల్లా షబ్బీర్ అహ్మద్ (చక్రం సంస్థ యజమాని)

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: NANDYAL**
**OS NO. 25/2025**
Gadhamsetty Indravathi. ...Plaintiff
**V/ S**
M/S Sai Deethya Bikes India Pvt Ltd., Naudyd. Rep. by its Managing Directors & 2 others. ...Defendants
**Summons to the Defendant No. 1& 2**
**D1.** M/s Sai Deethya Bikes India Pvt Ltd., Nandyal. Rep-by its Managing Directed, Mokshagundam Hari Krishna sarma
**D2.** Mokshagundam. Hari Krishna Sarma, S/o M. Krishana Murthy, Managing Director,M/S Sai Deetys Bikes India Pvt Ltd., Both are address : H-no.26-161-H. Near Tobacco Company, Nandyal Town and District
పైన కనబర్చిన వాది తనకు రావలసిన ప్రామిసరి నోట్ అప్పు వసూలు చేసుకొనుటకు పై కోర్టు నందు పై నంబరు కేసును దాఖలు చేసియున్నారు. పై నంబరు కేసునందు 1&2 ప్రతివాదులైన మీకు ఎన్ని మార్లు సమన్లు పంపినను విరీరు తీసు కొనందున మీకు పేపరు ప్రకటన ద్వారా తేలియ జేయడం ఏమనగా పై నంబరు కేసు నందు మీరు 30-12-2025 తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరయి మీ అభ్యంతరములు తెలుగు వలయును లేని యెడల మీ పరోక్ష మందు తీర్మా నించ బడనని తెలియజేయడమైనది.
**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా తేది: 30/12/2025**
ఇట్లు
**టి. మహమ్మద్ రఫీ,**
వాది తరపు న్యాయవాది, నంద్యాల.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL**
**ARC/KNL No 33 / 2025**
Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. ...Disputant
**Vs**
Mr.B.Rajasekhara Reddy & Others. ...Opponents
**NOTICE TO OPPONENTS TO 1 TO 5**
1) Mr B.Rajasekhara Reddy. S/O B.Thirupal Reddy, aged 41 years, Pirnav Software Solutons Pvt Ltd Sri Sai Dwarakamai Apartms Yella Reddy Guda AmeerpetHyderabad Rescedence Address.Hno.1-12 Flat No.503, HSDaraanjanaiah Residence Shaikpet Hyderabad. Telanganan state. Parmanent Residential Address D.no: 1-1-277, Karnamaia street, Allagada, Nandyal (Dist).
2) B.P.Pradeep kumar S/o B.P.Anjaneyulu, aged 38 years, working as a Pirnav Software Solutons Pvt Ltd Sri Sai Dwarakamai Apartms Yella Reddy Guda AmeerpetHyderabad Residential AddressHno.12-185, Badwel Road, S. Mydukur (v) & (m) Kadapa (Dist)
3) K.Surendranath Reddy S/o K.Nagendra Prasad Reddy , aged 30 years, working as a Asst Engineer Commissione,r Nagar Panchayat, Allagedd, Nandyal (Dist) Residing .Hno.1-51 Thellapuri (v) Gospedu (m) Nandyal (Dist)
4) Y.Kranthi Kumar S/o Y. Thulasi Ramudu, aged 42years, working as aTerritory Manager Petronas Lubricants (India) Pvt Ltd Kadapa. Residing D.no.1-54,Gondiparla Kurnool.
5) B.Mahalakshmamma W/O B.Thirupal Reddy aged 60 years, House Wife Residential Address D.no: 1-1-277, Karnamaia street, Allagada, Nandyal (Dist). ...OPPONENTS
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,89,2782-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.
**Deputy Registrar of Chits, Kurnool**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KURNOOL**
**ARC/KNL No 32 / 2025**
Between:-
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd, KURNOOL, Rep. by its Manager/Foreman. ...Disputant
**Vs**
Mr.P.Prasad Rao& Others. ...Opponents
**NOTICE TO OPPONENTS TO 1 TO 5**
1) Mr. P.Prasad Rao S/o P.Nagendra Rao aged 54 years, working as a Technical Officer, O/O Asst,Director Of Sericulture, Atmakur (m) Kurnool Deputation On A.D Sericulture, Peapully Nandyal (Dist).. Residence address Hno; 2-17,Eayamma Steet Karivana (v) Atmakur (m) Nandyal (Dist)
2). DP.Soma Sekhar S/o DP.Chennaiah aged 56 years, working as a Lab Technician Grade-11 Primary Health Centre Pamulapadu (v&m) Nandyal (Dist). Residence Address .Hno;15-20 Kishan Singh Street, Atmakur (m) Nandyak (Dist)
3). G.Narasaiah S/o G.Narasimhulu aged 58 years, Working as a Technical Officer On Deputation,O/o Asst, Director Of Sericulture, Reelingunit Atmakur (m) Nandyal (Dist)Residence address Hno 22-49F-8A,Sangaiah Peta, Nandikotur (m) Nandyal (Diat)
4). G.Rasool Basha S/o.G,Chand Basha aged 46 years, working as a S.G.Teacher M.PP. School Ramasamudram (v) Jupadu Banglow (m) Nandyal (Dist) Residence address Hno22-306F,B.S.R. Nagar Nandikottur (m) Nandyal (Dist)
5)P.Mounika W/o. P.Prasad Rao Aged41 Years Residence address Hno; 2-17,Eayamma Steet Karivana (v) Atmakur (m) Nandyal (Dist) ...OPPONENTS
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,22,223-00/-against you are hereby summoned/notice to appear in this Hon'ble court of Deputy Registrar of Chits in person on the23 th day of Dec 2025 at O/o. District Registrar, Registration & Stamps dept, Abbas Nagar, Kurnool at 11:00 AM to answer the afore said claim and you are directed to Produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
Give under my hand and seal of the Court on this th 23th day Dec 2025.
**Deputy Registrar of Chits, Kurnool**

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: NANDYAL**
**OS NO. 27 / 2025**
Gadhamsetty Indravathi. ...Plaintiff
**V/S**
M/S Sai Deethya Bikes India Pvt Ltd., Naudyd. Rep. by its Managing Directors & 2 others. ...Defendants
**Summons to the Defendant No. 1& 2**
**D1.** M/s Sai Deethya Bikes India Pvt Ltd., Nandyal. Rep-by its Managing Directed, Mokshagundam Hari Krishna sarma
**D2.** Mokshagundam. Hari Krishna Sarma, S/o M. Krishana Murthy, Managing Director,M/S Sai Deetys Bikes India Pvt Ltd., Both are address : H-no.26-161-H. Near Tobacco Company, Nandyal Town and District
పైన కనబర్చిన వాది తనకు రావలసిన ప్రామిసరి నోట్ అప్పు వసూలు చేసుకొనుటకు పై కోర్టు నందు పై నంబరు కేసును దాఖలు చేసియున్నారు. పై నంబరు కేసునందు 1 & 2 ప్రతివాదులైన మీకు ఎన్ని మార్లు సమన్లు పంపినను విరీరు తీసు కొనందున మీకు పేపరు ప్రకటన ద్వారా తేలియ జేయడం ఏమనగా పై నంబరు కేసు నందు మీరు 30-12-2025 తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరయి మీ అభ్యంతరములు తెలుగు వలయును లేని యెడల మీ పరోక్ష మందు తీర్మా నించ బడనని తెలియజేయడమైనది.
**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా తేది: 30/12/2025**
ఇట్లు
**టి. మహమ్మద్ రఫీ,**
వాది తరపు న్యాయవాది, నంద్యాల.

కర్నూలు కార్పొరేషన్ : పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ రాయపాటి శ్రీనివాస్

ఎమ్మిగనూరు : పోలియోచుక్కలు వేస్తున్న మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి

# మూఢనమ్మకాలతో పోలియో చుక్కలు ఆపొద్దు

**లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైజర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

మూఢనమ్మకాలతో పల్స్ పోలియో చుక్కలు వేయించడం ఆపొద్దని లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైజర్ జిల్లా న్యాయ సేవా అధికారిక సంస్థ చిల్డ్రన్ లీగల్ సర్వీస్ యూనిట్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సూచించారు. కల్లూరు చింతల ముని దేవస్థానం దగ్గర పోలియో బూత్ లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వలస కార్మికుల కుటుంబాల పిల్లలకు పోలియో చిక్కలు అందేలా పరిసర ప్రాంతాల వాళ్ళు సమాచారాన్ని అందించాలన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి సమాజానికి పునాది అని తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా పోలియో చుక్కలు వేయించడానికి పిల్లలను తీసుకురావాలన్నారు. పోలింగ్ బూత్ దగ్గరికి వచ్చిన చిన్నారులకు అందరికీ బిస్కెట్ ప్యాకెట్లు పళ్ళు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సభ్యులు లయన్ త్రినాథ్ కుమార్, లయన్ నాగ స్వామి నాయక్, ఆశావర్కర్ డి.శారద, అంగన్వాడీ వర్కర్ బి.వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణంలో గ్రామీణ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమంవిజయవంతమైంది. ఆదివారం మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి పట్టణంలోని లక్ష్మీ పేట అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనారు.

**కర్నూలు కలెక్టరేట్ :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని టిడిపి మండల అధ్యక్షుడు నాగిరెడ్డి అన్నారు. ఓర్వకల్లు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు నాగిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎఎన్ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు కలెక్టరేట్ :** కర్నూలు బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపిహెచ్‌డబ్ల్యు గ్రూప్ విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంలో, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో కళాశాల విద్యార్థినులు తమ సేవలను అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామినాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో విద్యార్థినులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు.కళాశాల లెక్చరర్లు వాణి ప్రసన్న, సుజాత, సోమేష్, జసింత తదితరులు పాల్గొన్నారు.

**కోడుమూరు :** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టిడిపి కోడుమూరు పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆలూరు:** చిన్నారుల బంగారు భవిషత్తు కు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని టిడిపి ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. ఆదివారం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో చుక్కలను వైకుంఠం జ్యోతి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు వేసి ప్రారంభించారు. పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, బాలింతలు పాల్గొన్నారు.

**హాలహర్వి :** మండల వ్యాప్తంగా ఆదివారం 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు , ఏర్పాటు చేసిన ప్రత్యేక బూత్‌లలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ తిమ్మయ్య, మనసూర్ వల్లి ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. నిట్రవట్టి సర్పంచి విజయమ్మ, గాదిలింగప్ప , సర్పంచి మల్లికార్జున ,తదితర ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లోని బూత్‌లను సందర్శించి, ప్రజల్లో అవగాహన కల్పించారు.

కర్నూలు కలెక్టరేట్ : ఓర్వకల్లులో పోలియో చుక్కలు వేసుత్న టిడిపి నాగిరెడ్డి

కోడుమూరులో :కోడుమూరులో పోలియో చుక్కలు వేసుత్న గంగాధర్‌నాయుడు

షూటింగ్ బాల్ బాలుర విన్నర్ జట్టు బాపట్ల,

షూటింగ్ బాల్ బాలికల విన్నర్ జట్టు అనకాపల్లి

# రాష్ట్ర షూటింగ్ బాల్ విజేత బాపట్ల, అనకాపల్లి

**ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్**

రెండు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి 44వ షూటింగ్ బాల్ పోటీలలో బాపట్ల జిల్లా జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోగా నెల్లూరు జిల్లా బాలుర జట్టు రెండో స్థానంతో నిలిచింది. బాలికల విభాగంలో అనకాపల్లి మొదటి స్థానం కాగా, బాపట్ల రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ముగింపు కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ సిఇఒ పి విజయకుమార్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగమణి, ఒలంపిక్ సంఘం కార్యనిర్వ కార్యదర్శి పి సునీల్ కుమార్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన జట్లకు అతిథులు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో యోగ సంఘం , అవినాష్, స్కూల్ గేమ్ సెక్రెటరీ కృష్ణ, జోసెఫ్ లక్ష్మయ్య, రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి జోసెఫ్, సురేంద్ర, డ్రాగన్ బోట్ అసోసియేషన్ అధ్యక్షులు, సాయికృష్ణలు హాజరై గెలపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే తాము మెచ్చిన క్రీడలను సాధన చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, కెడిసిసిబి మాజీ డైరెక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

# మేధోమధనం చేసుకోవాలి

**డాక్టర్ శంకర్ శర్మ సూచన**

**ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్**

క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటే తమకు తాము మేధోమధనం చేసుకొని ముందుకెళ్లాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ బి శంకర్ శర్మ క్రీడాకారులకు సూచన చేశారు. ఆదివారం స్థానిక కర్నూలు క్లబ్ ఇండోర్ స్టేడియంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ కేటగిరీలలో టైక్వాండో పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తరచుగా పోటీలు జరుగుతుంటే ఓటమి గెలుపులను చవిచూస్తూ ముందుకు వెళ్లాలంటే తమ మేధో శక్తిని పదును పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటి టైక్వాండ పోటీలు ఉపకరిస్తాయన్నారు. విఆర్ హాస్పిటల్స్ డైరెక్టర్ వాసురెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు శక్తి బలంతోపాటు చురుకైన కదలికలుంటే టైక్వాండలో రాణించి వచ్చునిక్రీడాకారులకు సూచన చేశారు. కర్నూలు మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ సమంతకమని పోటీల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కర్నూలు నగరాన్ని క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్న నిర్వాహకులకు ఆమె ప్రశంసలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంగం అధ్యక్షులు బి. రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు పరుశురాం కొండపోగు చిన్న సుంకన్న, వెంకటేష్, తేజ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ , ఎన్.శమంతకమణి

# నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు

**ప్రజాశక్తి-ఆదోని**

పోలియోరహిత ఆదోని ఏర్పాటుచేసుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి తెలిపారు. ఆదివారం పట్టణంలోనే నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని పట్టణంలో సుమారు 20,000 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 127 కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారని అన్నారు. బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రాంతాలలో 12 చోట్ల పోలియో చుక్కలు వెశామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పల్స్ పోలియో తప్పనిసరిగా వేయించూసుకోవాలన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని, దీనిని ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్‌కుమార్, హెల్త్‌అధికారులు పర్యవేక్షించారు.

పోలియోచుక్కలు వేస్తున్న చైర్‌పర్సన్ లోకేశ్వరి

# సామాజిక న్యాయం చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి

**ప్రజాశక్తి-ఎమ్మిగనూరు.**

రాష్ట్రంలోని 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు నూతన అధ్యక్షులను ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంలో సామాజిక న్యాయానికి, మహిళా సాధికారతకు పట్టం కట్టారని ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుల నియామకం జాబితాను విడుదల చేయడంతో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరోసారి బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, మహిళా సాధికారతకు అగ్రస్థానం కల్పించి నిరూపించుకుందన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, ముస్లిం మైనార్టీలకు 1 చొప్పున కేటాయించి అణగారిన వర్గాలకు రాజకీయ సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. ముఖ్యంగా ఐదుగురు మహిళలను జిల్లా అధ్యక్షులుగా నియమించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో టిడిపి ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి బోయ (వాల్మీకి) సామాజిక వర్గానికి చెందిన గుడిసె కృష్ణమ్మను నియమించడంతో బడుగుల పార్టీగా చంద్రబాబు తన నిబద్ధతను చాటుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. భవిషత్తులో ప్రజలకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తారన్నారు.

# ఉర్దూ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో కర్నూలు నగరానికి చెందిన ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కెవి. సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో, షేక్ అమీర్ కాంస్య పతకం సాధించి మెరిశాడు. అమీర్‌తో పాటు షేక్ ఫైజాన్, షేక్ ఆయాజ్, షేక్‌సమీ, షేక్ షాహిద్‌లు కూడా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. పుష్పరాజ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు కుమారి ఉమా మహేశ్వరి, శారదలు పడిన కష్టాన్ని ప్రత్యేకంగా కొనియాడారు. జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రసూల్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాస్థాయి విజేత కౌతాళం జట్టు

**ప్రజాశక్తి- కౌతాళం**

జిల్లా స్థాయిలో కౌతాళం మండలం మహిళ ఉపా ధ్యాయుల జట్టు విన్నర్గా నిలిచిందని ఎంఈఓలు రా మాంజ నేయులు, శోభారాణి తెలిపారు. ఆదివారం వారు మాట్లా డుతూ జిల్లాస్థాయిలో జరిగిన త్రోబల్ గేమ్స్‌లో కర్నూల్ జట్టుపై కౌతాళం మహిళా ఉపాధ్యాయుల జట్టు విజయం సాధించారన్నారు. జట్టు సభ్యులకు అభినందించారు ఇలాగే రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

విజేతలయిన కౌతాళం మహిళా జట్టు

# కాంగ్రెస్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా కార్యాలయంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు కేక్ కట్ చేశారు. అనంతరం క్యాండిల్ లైట్స్ ప్రదర్శన చేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలానిబాషా, పాస్టర్ మనోహర్‌బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి బాషా, ఒబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి. సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ.సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అమన్, ఎస్‌సి సెల్ మాజీ చైర్మన్ ఇ. లాజరస్, ఐఎన్‌టియుసి సిటీ అధ్యక్షుడు ఆర్.ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు జి.వెంకటస్వామి, జోసెఫ్ నోయల్, అబ్దుల్ హై, షేక్ మాలిక్‌బాషా, వసీంబాషా, గయాస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

దిన్నెదేవర పాడులో సిసి రోడ్డును ప్రారంభిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గులు దస్తగిరి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ :** కర్నూలు మండలం దిన్నె దేవరపాడు గ్రామ పంచాయతీ పరిధిలో పుల్లారెడ్డి కాలేజీ దగ్గర నుండి జగన్నాథగట్టు వరకు నూతనంగా నిర్మించిన సిసిరోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల దైనందిన అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సిసి రోడ్డు నిర్మాణంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు సులభంగా ప్రయాణించగలరని, వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని అన్నారు. జగన్నాథ గట్టు ప్రాంతానికి వెళ్లే ఈ రోడ్డు ఎంతో కీలకమైందని, ప్రజల ఎన్నో సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాధవస్వామి, గ్రామపెద్ద మోహన్‌రెడ్డి, ఇంజనీర్ కరెన్న, ఎంపిడిఒ రఘునాథ, నిలయం రంగ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కర్నూలులో ఎస్‌వి మోహన్‌రెడ్డి నాయకత్వంలో రక్తదానం చేస్తున్న వైసిపి కార్యకర్తలు

29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి కేక్ కట్‌చేస్తున్న నాయకులు

# ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు

**ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్**

కర్నూలు జిల్లాలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదానం, కేకు కటింగ్, గవర్నమెంట్ ఆస్పత్రిలో బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కర్నూలులో ఎస్‌వి.మోహన్‌రెడ్డి, ఎస్‌వి.విజయమనోహరి, ఎస్‌వి జనక్‌దత్తరెడ్డి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో జగనన్నకు ఉన్న అభిమానమే ఈ వేడుకల్లో ప్రతిబింబించిందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ శరీన్ నగర్‌లో వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాలమేరకు కల్లూరు అర్బన్ 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు అర్బన్ వైసిపి కార్పొరేటర్లు, మండల నాయకులు, మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**ఆదోనిరూరల్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదోనిలో వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తన నివాసంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున పాల్గొన్న వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండలం పరిధిలో పెద్ద హరివణం, పెద్దతుంబలం, మండగిరి, విరుపాపురం, ఆరెకల్, తదితర గ్రామాలలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**కలెక్టరేట్ :** ఓర్వకల్ మండల కేంద్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి తిప్పన్న జడ్‌పిటిసి రంగనాథ్‌గౌడ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**కోసిగి:** మండల పరిధిలోని ఆగసనూరు గ్రామంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సర్పంచి ఉలిగయ్య అధ్యక్షతన గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గజ మాలతో అందంగా అలంకరించారు. పెద్ద ఎత్తున కేక్ కట్ చేశారు. 2029లో మళ్లీ జగన్ సీఎం అవ్వడం ఖాయమని , వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామంలో బిస్కెట్లు పాలు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు.

**మద్దికెర :** వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపిపి అనిత యాదవ్, వైసిపిమండల కన్వీనర్ మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, డిఎస్ శ్రీనివాసులు, ఎంపిటిసి అంజి, కృష్ణయాదవ్, ఎస్‌సి సెల్ నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**ఆలూరు:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరులో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు, తనయుడు చంద్రశేఖర్ మాట్లాడారు.ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులుపాల్గొన్నారు.

కోసిగి: అగసనూరు గ్రామ సర్పంచి ఉలిగయ్య ఆధ్వర్యంలో జగన్ జన్మదినం

ఆలూరు : ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు ఆధ్వర్యంలో జగన్ జన్మదినం

మద్దికేర నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక నాయకులు

# నూతన ఎస్ఐ హరితకు శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-మద్దికేర**

మద్దికేర నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హరితను బుధవారం సిపిఎం, ఎస్ఎఫ్ఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రవికుమార్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు, తావులేకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు రాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్సీలు ఎస్టీలు నిరుపేద కుటుంబాల మీద దాడి, అన్యాయం జరిగినప్పుడు దళితులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ డివైఎఫ్ఐ నాయకులు, హరి, కార్యకర్తలు బోడన్న, అనిల్, చరణ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఫోటోగ్రాఫర్ రాఘవేంద్ర, బొజ్జన్న, సంజీవ రాయుడు, తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ తప్పక ధరించండి

**- ఎస్సై సతీష్ కుమార్**

**ప్రజాశక్తి - చిప్పగిరి:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్సై సతీష్ కుమార్ వాహన ధరలకు సూచించారు. ఆదివారం చిప్పగిరి టు గుంతకల్ కు పోయే దారిలో వాహనాలను తనిఖీ నిర్వహించి వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడితే ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, అలా ఇవ్వడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పోలీసులు ఖాదర్ వలీ, పులి రాజు పాల్గొన్నారు.

## హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీనివాసరావు

**ప్రజాశక్తి-ఆదోని**

ఆదోని నియోజకవర్గం హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆవకాయ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం ఆయనను ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజీబ్ హమ్మద్, అడ్వకేట్ వినోద్‌రెడ్డి సన్మానించారు. శ్రీనివాసరావు మాట్లాడారు. ఆదోని నియోజకవర్గంలో హోటల్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటామన్నారు. కార్యవర్గం సమావేశంలో గౌరవ అధ్యక్షుడు బసవన్నగౌడ్ ఆధ్వర్యంలో తనను అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అధ్యక్షులుగా ఆవకాయ శ్రీనివాసరావు, సెక్రటరీగా అన్నుబాయ్, ట్రెజరర్‌గా అరుణ్,గౌరవ సలహాదారులుగా విట్టా రమేష్, కెబి. రాజుస్వామి, మాధవస్వామి టి.వీరేష్ ఉంటారన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

ఆళ్లగడ్డ : చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

ఆత్మకూరులో...

చాగలమర్రిలో..

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో పల్స్ పోలియో సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజంగా దేశాన్ని తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ఒకటి నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగాల దస్తగిరి రెడ్డి, సూపర్వైజర్ శాంతి, ల్యాబ్ టెక్నీషియల్ శ్రీనివాసులు, ఫార్మాసిస్టు సంజీవ రాయుడు పాల్గొన్నారు.

**పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం :** అహోబిలం పిహెచ్సి పరిధిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయినట్లు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్వాతి, డాక్టర్ లిఖిత్ రెడ్డిలు ఆదివారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 0 నుండి 5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశామన్నారు. దిగువ అహోబిలం దేవస్థానంలో ట్రాన్సిట్ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్వాతి హాస్పిటల్ వైద్యులు అక్షింతల సాయి తేజస్విని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**పాణ్యం** మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు మెడికల్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణుడు పేర్కొన్నారు. పాణ్యంలో సీతక్క పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. **అవుకు :** మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా మొదటి రోజు ముగిసిందని ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ యమునా అన్నారు. మండలంలో 3900 మంది చిన్నారులు ఉండగా 98 శాతం చిన్నారులకు పోలియో చుక్కలను వేసినట్లు చెప్పారు. ఎంపీపీ చల్ల రాజశేఖర్ రెడ్డి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 37 బూతులను, రెండు ట్రాన్సిట్ పాయింట్లు రెండు మొబైల్ వాహనాల ద్వారా పోలియో చుక్కలను వేశారు.

**వెలుగోడు :** 0-5ఏళ్లలోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పనూరులోని సచివాలయంలో ఆయన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.

**ప్యాపిలి :** నిండు జీవితానికి రెండు చుక్కలు బలమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. పోలియో రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జాతీయ పల్స్ పోలియోను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కెవిఎస్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయన చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, పనిరాజ్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు మధు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

**కోవెలకుంట్ల :** పట్టణంలోని సంతపేటలో ఉన్న నాల్గో అంగన్వాడీ సెంటర్లో 5, 6, 7 వార్డుల చిన్నారులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి పోలియో చుక్కలు వేశారు. పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేసి శాశ్వత అంగవైకల్యం నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ పంచాయతీ, వాల్మీకి నగర్, ఆర్టిసి బస్టాండ్ వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల అధికారి వరప్రసాదరావు, ఆశా, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

**నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో చిన్నారులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచి చిన్న నాగలక్ష్మయ్య, మాండ్ర పురుషోత్తం రెడ్డి, మౌలాలి, నవీన్, ఫరూక్, కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**పాములపాడు :** మండలంలోని తుమ్మలూరు కృష్ణరావుపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపిడిఒ చంద్రశేఖర్ పరిశీలించారు. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎస్‌వి రాజు, తుమ్మలూరు సర్పంచి ప్రసాద్ రావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**కొత్తపల్లి :** రెండు చుక్కలతో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేద్దామని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ తెలిపారు. కొత్తపల్లి మండలంలో జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు జబ్బీర్, దీపా నాగవేణి, గులాబ్షా, విజయేంద్ర, జుబేదా, వైద్య, అంగన్వాడీ సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో పల్స్ పోలియో విజయవంతంగా ముగిసింది. తహశీల్దార్ రత్న రాధిక, బైర్లూటి పిహెచ్‌సి డాక్టర్ బేతంహర్ష సెంటర్లను తనిఖీ చేస్తూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఆశా, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాలలో..

శిరివెళ్లలో..

నందికొట్కూరు టౌన్

**మహానంది :** ప్రతి చిన్నారి భవిష్యత్తులో చక్కటి జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ నాగ మల్లేశ్వరి, పిహెచ్ఎన్ సీతారాములు, ఆరోగ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**కొలిమిగుండ్ల :** ప్రతి చిన్నారి భవిష్యత్తులో చక్కటి జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకోవాలని పెట్టికోట గ్రామంలో పాఠశాలలోనే పోలింగ్ కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలను తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి చిన్నారులకు వేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శ్రీలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే డాక్టర్ హరి చరణ్, డాక్టర్ నాగార్జునలు కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**పగిడ్యాల :** మండల పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం అయ్యిందని మండల వైద్యాధికారి అనిల్ కుమార్ తెలిపారు. పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 26 పోలింగ్ కేంద్రాల్లో 3,206 పిల్లల గాను 3,126 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచి సుజాత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో..

కోవెల కుంట్లలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి

కొత్తపల్లిలో..

**చాగలమర్రి :** 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులసమ్మ, ఎంపీపీ వీరభద్రుడు పేర్కొన్నారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష,టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి మాబుషరీఫ్, మౌళాలి, హనీఫ్, జల్సాగౌస్‌లు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వైద్యులు ఇమ్రాన్, అంజలి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5868 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం కాగా 5570 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసామన్నారు. ముత్యాలపాడు గ్రామంలో పోలియో కేంద్రాన్ని సంచార చికిత్స జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెల్త్ సూపర్‌రైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

**శిరివెళ్ల :** పోలియో రహిత సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నీటి సంఘం చైర్మన్ సూర రామ పేర్కొన్నారు. ఆదివారం శిరివెళ్లలోని1వ సచివాలయంలో 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు రక్షణగా నిలుస్తాయన్నారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు.

# ఘనంగా మాజీ సిఎం పుట్టినరోజు వేడుకలు

## - జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు

నంద్యాల కలెక్టరేట్

బనగానపల్లె

ఆత్మకూరు

బండి ఆత్మకూరు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నంద్యాలలోని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, వైసిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరం, ఐ బ్యాంకును ఏర్పాటు చేశారు. వైసిపి అభిమానులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని రక్తదానం, నేత్రదానానికి అంగీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ మరోసారి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జగనన్న అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పిపి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కల్లూరు రామలింగారెడ్డి, మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, సీనియర్ నాయకులు ప్రహ్లాద రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కమిటీ, అసెంబ్లీ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**గోస్పాడు :** మండలంలోని పసురుపాడు గ్రామంలో ఎంపీటీసీ భక్తవత్సల రెడ్డి, గడ్డం ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పిపి నాగిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు అల్పాహారాన్ని మాజీ ఎమ్మెల్యే వడ్డించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి పిపి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు కాంతారెడ్డి, నాగరాజు, చిన్న వెంకటసుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, భీమ లింగేశ్వర్ రెడ్డి, త్రిలింగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**రుద్రవరం** లోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు బాణ సంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ మబ్బు బాలస్వామి, కొల్లం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**బనగానపల్లె**లోని వైసీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు మాజీ ఎమ్మెల్యే పండ్లు, పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు జిల్లెల్ల శంకర్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, కొత్తపేట రమణ, కుమ్మరి సురేష్, రవికుమార్ రెడ్డి, దేవుడు గౌడ్ పాల్గొన్నారు.

**ఆళ్లగడ్డ:** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గోట్లూర్ సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, శీలం సురేంద్రనాథ్ రెడ్డి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వర్ రెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **అలాగే** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శిరివెళ్ల :** మండలం కోటపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప, సుబ్బయ్య శెట్టి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు గోపాల్ రెడ్డి రఘురాం రెడ్డి, లత పామిడి సవాలి, బబుల్, దస్తగిరి, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చాగలమర్రి :** పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలో ఎంపీపీ గృహంలో ఎంపీపీ వీరభద్రుడు, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు షేక్ బాబులాల్ ఆధ్వర్యంలో మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన పేదప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, చక్రం షబ్బీర్, గణేష్‌రెడ్డి, దస్తగిరి, వైస్ ఎంపీపీ రఫి, సర్పంచ్‌లు బాలీశ్వరరెడ్డి, గోవిందయ్య, గేట్లమాబు, షబ్బీర్ అహమ్మద్, చిన్ననాయుడు, ఖాదర్‌భాష, పెయింటర్ రఫి, జాబీర్, బ్రాందీన్, బబ్లూ, పప్పీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**పాణ్యం :** పాణ్యం మండలంలో వైసీపీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు రామ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పుల్లయ్య, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల రూరల్ :** నంద్యాల మండలం కానాల గ్రామంలో వైసిపి నాయకుడు మేఘనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు కాటసాని ఉదయ్ కుమార్ రెడ్డి, నూర్ భాషా, పిడి ఉసేని, శివశంకర్, దూదేకుల కాశీం, రంగారావు, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును వేడుకలను ఆత్మకూర్ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్మీర్, కౌన్సిలర్ విజయ్ చౌదరి, మారుబోతుల విజయ్, పాణ్యం పార్వతి, బోయ లక్ష్మమ్మ, వైసిపి నాయకులు అంజాద్ అలీ, లక్ష్మి రెడ్డి, దుర్గమ్మ పాల్గొన్నారు.

**నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారాసుధీర్ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరు పాత బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి సహకారంతో వైసిపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 101 మంది వైసిపి అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

**బేతంచర్ల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కుల మత జాతి వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన మహా గొప్ప పరిపాలన ధకుడు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును వేడుకలను ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కుంచె తిరుమలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు.

**వెలుగోడు :** మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు భాకాంక్షలు తెలిపారు. వేల్పూరు గ్రామంలోని వైసిపి రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి అంకాలమ్మ గుడి దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి లాలం రమేష్, సర్పంచి జైపాల్, అంబాల ప్రభాకర్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఇలియాస్, శ్రీనివాసరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

**ప్యాపిలి :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బొర్రా మల్లిఖార్జున రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి కృష్ణా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, రాజా మురళీ కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, బోరెడ్డి రఘునాథ్ రెడ్డి, సుంకయ్య, మస్తాన్ ఖాన్, బషీర్, ప్రేమసాగర్ రెడ్డి, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొండయ్య, జింకల అంజి, ఇమాముద్దీన్, మద్దిలేటి, పాండు, అలేబాదు ప్రవీణ్, జాకీర్ పాల్గొన్నారు.

**బండి ఆత్మకూరు :** పేదల ఆశాజ్యోతి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసిపి మండల కన్వీనర్ బారెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సంత జూటూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కొంగీస శివశంకర్, భూమా రఘునాథరెడ్డి, దూదేకుల మౌలాలి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, కొంగీస సుధాకర్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిమాజీ సర్పంచి వేదనాయకం, జయసూర్య రాజు, ఎల్లనాయుడు యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కోవెలకుంట్ల :** కోవెలకుంట్ల మండలంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండలంలోని కమడాల మెట్ట నుంచి వీఆర్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, కర్ర హర్షవర్ధన్ రెడ్డి, పొట్టిపాడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పగిడ్యాల :** మండలంలో మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను బస్టాండ్ ఆవరణంలో వైసిపి మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా లక్ష్మాపురం గ్రామంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ ఉస్మాన్ బాష, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలోను వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పేరుమాల శేషన్న, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి :** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి బర్త్ డే వేడుకలను వెల్దుర్తి వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

బేతంచెర్ల

చాగలమర్రి

గోస్పాడు

కోవెలకుంట్ల

నందికొట్కూరు టౌన్

శిరివెళ్ల

రుద్రవరం

జడ్పిటిసి సుంకన్న ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు. పాత బస్టాండులోని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో బాలాజీ, దేవరాజు, సిద్ధ కార్యకర్తలు పాల్గొన్నారు.